# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక


బుధవారం,
15 నవంబరు, 2023


సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-










## చేసేది లంగా పనులు...

# పైగా బెదిరింపులా?

రీగల్ రియల్ ఎస్టేట్ మోసాలపై వార్త మిర్రర్ దినపత్రిక ను ఆశ్రయించిన బాధితులు

పే బ్యాక్ చేస్తామని ఒప్పందాలు... బాధితులకు చెల్లించని వైనం

కస్టమర్ల వద్ద నుంచి కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన రీగల్ రియల్ ఎస్టేట్

ఇప్పుడదే యాజమాన్యం పేరు మార్చి మరొక రియల్ కంపెనీ ఏర్పాటు

ఇక్కడ కూడా అదేవిధంగా కస్టమర్లను బురిడీ కొట్టించేందుకు ప్లాన్

( వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి )

కస్టమర్లకు కుచ్చుటోపి పెట్టి కోట్లు కొల్లగొట్టిన రీగల్ రియల్ ఎస్టేట్ సంస్థ, ఇప్పుడు పేరు మార్చి కొత్త అవతారాన్ని ఎత్తింది. గతంలో ఎలాగైతే పే బ్యాక్ ఆఫర్ల పేరిట కస్టమర్లను మోసగించారో... ఇప్పుడు కూడా అచ్చంగా అదే విధంగా మోసగించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. రీగల్ రియల్ ఎస్టేట్ పేరిట జరిగిన మోసాన్ని బాధితుల ద్వారా తెలుసుకున్న వార్త మిర్రర్ డిజిటల్ దినపత్రిక, అదే యాజమాన్యం ఆధ్వర్యంలో కొత్త అవతారం ఎత్తిన రియల్ కంపెనీ చేయబోయే మోసాన్ని ఎత్తిచూపే ప్రయత్నాన్ని చేస్తోంది... ఈ విషయాన్ని తెలుసుకున్న ఆ కంపెనీ కి చెందిన పనికిమాలిన సన్నాసి ఒకడు వార్త మిర్రర్ ప్రతినిధులకు ఫోన్లు చేసి వార్తలు ఎందుకు రాస్తున్నారు, నాకు రాసిన వార్తలను వాట్సాప్ లో ఎందుకు పెడుతున్నారంటూ ఆరా తీసి బెదిరించే ప్రయత్నాలు చేయడం చూస్తుంటే... దొంగ ఎవడు అంటే భుజాలు తడుముకున్నట్టుగా ఉంది. అయినా లంగా పనులన్నీ చేసి, ప్రజలను నిలువునా మోసగించి కోట్లకు పడగలెత్తి ఫోన్లు చేసి బెదిరిస్తామంటే... బెదిరిపోవడానికి ఇక్కడ ఉన్నది అల్లాటప్ప వ్యక్తులు ఏమి కాదు. నికార్సైన జర్నలిస్టులను... నిజం కోసం కడవరకు పోరాడుతారని తెలుసుకుంటే మంచిది. గతంలో రీగల్ రియల్ ఎస్టేట్ పేరిట కస్టమర్లను ఎలా మోసగించింది, ఇప్పుడు కొత్త కంపెనీ ఎవరి పేరిట ముందు ఏర్పాటు చేశారు... ఇప్పుడు దాన్ని ఎవరు నిర్వహిస్తున్నారు... ఎండి పేరిట కాకుండా, అడ్వైజర్ గా ప్రకటించిన వ్యక్తి ఎందుకు కస్టమర్లకు పే బ్యాక్ చేస్తామని ఒప్పందాలను కుదుర్చుకుంటున్నారు... రియల్ ఎస్టేట్ వెంచర్ల లో చేస్తామన్న డెవలప్మెంట్ ఎందుకు చేయట్లేదు... ఒక్కటేమిటి అన్ని విషయాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నాన్ని త్వరలోనే వార్త మిర్రర్ డిజిటల్ దినపత్రిక చేస్తుంది. తస్మాత్....జాగ్రత్త!



## పాపాల భైరవుడు కెసిఆర్ శిరచ్ఛేదనకు

# సమయమిదే

### వంద తప్పులు చేసిన శిశుపాలుడు కెసిఆర్

- ఈ ఎన్నికలతో బొందపెడితేనే యువతకు న్యాయం
- ఆడబిడ్డను ఇక్కడ నిలబెడితే అవాకులు చవాకులా
- శ్రీహరి, రాజయ్యల బాగోతం వారిద్దరే చెప్పుకున్నారు
- సర్పంచ్‌ల జీతాలు మింగిన ఘనుడు ఎర్రబెల్లి
- స్టేషన్ ఘనాపూర్ సభలో నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందని,లేకపోతే 30లక్షల మంది నిరుద్యోగ యువకులు అడవి బాట పట్టే పరిస్థితి వస్తుందని పిపిసి చీఫ్ రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే.. కేసీఆర్ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చిందన్నారు. ఎలా ఆమె కేసును అభాసుపాలు చేశారో మనమంతా చూశామన్నారు. శిశుపాలుడి వంద తప్పులు పూర్తయ్యాక శిరచ్ఛేదనం జరిగింది. పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే.. బీఆర్ఎస్ ప్రభుత్వం నేల కూలాల్సిందేనని అన్నారు. బిఆర్ఎస్ నేత కడియం శ్రీహరి గురించి తాను కొత్తగా చెప్పాల్సిన అవసరం ఏం లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శ్రీహరి, రాజయ్యలు ఇద్దరి జాతకాలు ఒకరివొకరు చెప్పుకుని ఉద్యోగాలు ఊడకొట్టుకున్నోళ్లేనని అన్నారు. మంగళవారం నాడు స్టేషన్ ఘనపూర్ లో ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..'ఒక ఆడబిడ్డ ఇక్కడ పోటీ చేస్తుంటే రాజయ్య, శ్రీహరి ఇష్టం

మిగతా 2లో..



# రైతు స్థిరంగా ఉండాలి

## వ్యవసాయ స్థిరీకరణకై రైతుబంధు తెచ్చాం

- తెలంగాణ వచ్చిన్నాడు గందరగోళ పరిస్థితులు
- ఇయ్యాల బ్రహ్మాండమైన సదుపాయాలు
- రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా?
- ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే..
- తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్
- 30లక్షల పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి?
- ధరణి పుణ్యమాని ఎవరి భూమి వాళ్లకే ఉన్నది
- ఇబ్రహీపట్నం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా? ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే. తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్. 30లక్షల 10హెచ్‌పీ పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి? ఈ పంపుసెట్లు కొనాలంటే వీని తాత ఇస్తడా? అయ్య ఇస్తడా? ఎక్కడి నుంచి రావాలి' అంటూ సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఇబ్రహీపట్నం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ నేతల వ్యవహారశైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 'హేరాఫేరీ లేకుండా.. ఒకరి భూమిని ఒకరు కాజేయకుండా.. ఎవరికి కోపం వచ్చినా కిందిమీద చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చాం. ఈ పోర్టల్‌తో రైతులు ఇవాళ

మిగతా 2లో..



## 6 నెలలకో సీఎం

# మారడం పక్కా

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి మాట దేవుడెరుగు!

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదవుల పంచాయతీయే

తెలంగాణ ఫెడరేషన్ సమావేశంలో మంత్రి కేటీఆర్

2లో

## 70 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కేసీఆర్ పెట్టుబడి: బండి సంజయ్



కరీంనగర్‌లో చెల్లని రూపాయి పొన్నం ప్రభాకర్ అని చురకలు

కొంతమంది పోలీసు అధికారులు కేసీఆర్ కోసం పనిచేస్తున్నారన్న బండి సంజయ్

బీఆర్ఎస్‌లో నలుగురు ముఖ్యమంత్రి పదవి కోసం కొట్లాడుతున్నారని వ్యాఖ్య



## బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ఎన్నికలలో ఓడించాలి
## ఏటిసి ప్రధాన కార్యదర్శి బాలరాజ్ కార్మిక శ్రేణులకు పిలుపు

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:నవంబర్ 14:దేశంలో కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలను ఎన్నికలలో ఓడించాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ కార్మిక సంఘ శ్రేణులకు పిలుపునిచ్చారు మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం రోజున ఎఐటియుసి కార్యాలయం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగింది ఏఐటియుసి రాష్ట్ర నేత బాలరాజు మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో దేశంలోని ఉద్యోగ కార్మికుల హక్కులను సంక్షేమాన్ని కాల రాసారని విమర్శించారు ఇప్పటికీ 8సార్లు దేశవ్యాప్త సమ్మెలు కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేశామని అయినా మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలు చేపడుతూ బరితెగించి ముందుకు పోతుందన్నారు అనేక త్యాగాల రక్తార్పణంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందన్నారు కనీస వేతనాలు లేవు తిరిగి 12 గంటల పనికి ఒత్తిడి తెస్తుంది కాంట్రాక్టు వర్కర్స్ పర్మినెంట్ లేదు స్కీం వర్కర్స్ అయిన అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం వర్కర్స్ పని భద్రతలేదు ఉద్యోగులుగా గుర్తింపు లేదు ఈఎస్ఐ పిఎఫ్ బీమా సౌకర్యాలు లేవు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై పెనుబారం మోపిందన్నారుఅందుకే కలిసి వచ్చే వివిధ పార్టీలను కలుపుకొని కార్మిక శ్రేణులను చైతన్య పరిచి ఆ రెండు పార్టీలను ఓడించాలన్నారు బీడీ కార్మిక సంఘం నేతలు సామల మల్లేశం సుతారి రాములు మాట్లాడుతూ బీడీ పరిశ్రమపైఆంక్షలు విధించి జీఎస్టీ పెంచిందన్నారు.కేంద్ర కార్మిమ సంక్షేమ నిధి ద్వారా వచ్చే పథకాలు నిలిపి వేసిందన్నారు ఇఎస్ఐ సౌకర్యం లేదని బీడీ కార్మికుల ఇళ్ల నిర్మాణం సాయం పిల్లల ఉపకార వేతనాలు నిలిపివేసిందన్నారు కార్మిక కనీస పెన్షన్ పదేళ్లుగా పెంచలేదన్నారు. రాష్ట్రంలో బీడీ కార్మికుల జీవనభృత్తి సగం మందికి రాలేదన్నారుతదితర సమస్యలు దశలవారీగా చేపట్టాలన్నారుఈ సమావేశంలో పలు తీర్మానాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా మహాసభలు డిసెంబర్ జనవరిలో, రాష్ట్ర మహాసభలు మార్చిలో తప్పకుండా నిర్వహించాలన్నారు శ్రామిక పాఠశాల చేర్పించాలి. ఈఎస్ఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డిసెంబర్ నెలలో అప్లికేషన్లు ఫీజులు చెల్లించాలని బీడీ కార్మిక సంఘాన్ని రిజిస్టర్ చేయాలని ట్రేడ్ యూనియన్ క్లాసులు నిర్వహించాలని తీర్మానించడం అయిందిఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నేతలు విలాస్ సమ్మయ్య ముక్రం కేవీ అనసూయ రంగారెడ్డి బిక్షపతి కాసిం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## రైతులకు మద్దతు ధర కే కొనుగోలు:నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎఇఒ

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:నవంబర్ 14:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి వారి అద్వర్య%శీ%లో బుగ్గారం మండలం లోని బుగ్గారం మద్దునూర్ సిరికొండ చిన్నపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార శాఖ దత్తత అధికారి వి. రాము ప్రారంభించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు 17శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర గ్రేడ్ ఎ క్వింటాలు కు 2203సాధారణ రకం 2183 పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎఇఒ శ్రీనివాస్ పిఏసీఎస్ సెక్రటరీ అయ్యోరి రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు



## కె ఎల్ అర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పలు కాలనీ నాయకులు

వార్త మిర్రర్ నవంబర్ 14 : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ 24 వ డివిజన్ లో జయశంకర్ కాలనీ మరియు వై యస్ ఆర్ కాలనీ లకు సంబంధించిన పలువురు నాయకులు నవారు మల్లా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి బడంగ్ పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగిరింత నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, జి లక్ష్మయ్య గౌడ్, వి.శంకర్, ఎస్ నరసింహ్మాగౌడ్, శ్రీధర్, వి.శ్రీనుచారి, పరమేష్ చారి, అనిల్ చారి, నరసింహ్మ , వెంకటేష్, డి.సుదీర్, కొల్లూరి మల్లికార్జున్, శశిధర్ రెడ్డి, వీరేష్ తదితరులు పాల్గోన్నారు.



## జల్పలీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కె ఎల్ అర్

వార్త మిర్రర్ నవంబర్ 14 : నేడు మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి శ్రీరాం కాలనీలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు తదనంతరం ముస్లిం సోదరులతో పాదయాత్ర చేయడం మరియు వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.




## లౌకిక వాదాన్ని కాపాడేది కమ్యూనిస్టులే
## ప్రమాదకర బిజెపి ,బీఆర్ఎస్ లను ఓడించాలి

సెమినార్లో మాజీ ఎమ్మెల్యే గఫూర్ మిర్యాలగూడ ,నవంబర్ :- 14 ( వార్త మిర్రర్) ఋఋఋఋఋ-ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు లౌకిక వాదాన్ని కమ్యూనిస్టులే కాపాడుతారని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ అన్నారు అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక కరీం ఫంక్షన్ హాల్ లో ప్రస్తుత రాజకీయాలు అసెంబ్లీ ఎన్నికలు మన కర్తవ్యం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రమాదకరంగా మారిందని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ఆరోపించారు దేశ సంపదను ఆదాని, అంబానీ లకు ధారా దత్త%శీ% చేస్తున్నాడని విమర్శించారు. మోడీ మరోసారి ప్రధాని అయితే దేశాన్ని అమ్మేస్తాడని ధ్వజమెత్తారు. మోడీని గద్దె దించేందుకే ఇండియా కూటమిలో చేరామని చెప్పారు. కెసిఆర్ బిజెపితో లోపాయి కారికంగా ఒప్పందం చేసుకోవడం వల్లనే వామపక్షాలతో దూరమయ్యాడని తెలిపారు. కాంగ్రెస్ తో సీట్ల విషయంలో జాప్యం చేయడం వల్లనే సిపిఎం ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. బిజెపి,బీఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా ప్రధానంగా సిపిఎం పోరాడుతుందని సిపిఎం అభ్యర్థులను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించి అసెంబ్లీకి పంపించితే అసెంబ్లీలో ముందు సీట్లో కూర్చుంటానని ప్రజా సమస్యలపై ప్రభుత్వంను నిలదీసే అవకాశం ఉంటుందన్నారు. నియోజవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఇతర పార్టీల నాయకులను గెలిపిస్తే చివరి సీట్లలో కూర్చుంటారని వాళ్లు పైరావీలు, అక్రమాలు అవినీతిలకు పాల్పడడమే తప్ప ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం దొరకద అన్నారు. తాను అందరివాడినని, ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. ముస్లింల సంక్షేమ%శీ% తో పాటు వారి అభివృద్ధికి పాటుపడతారన్నారు. ముస్లింలకు అనుకూలంగా ఉండే విధంగా షాదిఖాన నిర్మించి ఇస్తానని, మసీదుల అభివృద్ధికి పాటుపడతారని, స్మశాన వాటిక పారి గోడ నిర్మాణం కు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు చాంద్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఫ్తి ఇమ్రాన్, రఫీఉద్దీన్, సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హామీదోద్దీన్, ముఫ్తి ఉమర్, హాఫీజ్ రఫీ, ఆర్షద్, సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, డా.మల్లు గౌతమ్ రెడ్డి అవాజ్ నాయకులు వదూద్, సమద్, జహంగీర్, కరీం, అంజాద్ పాల్గొన్నారు.



## పొలాస గ్రామంలో సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించిన జడ్పీ చైర్మన్ దావవసంత

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:నవంబర్ 14:జగిత్యాల రూరల్ మండల పోలాస గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్ కు మద్దతుగా ఇంటింటా ప్రభుత్వఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ఎమ్మెల్యే సతీమణి రాధిక ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్ రూరల్అ ర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం సురేందర్ రావు పాక్స్ చైర్మన్ సందీప్ రావు మాజీ సర్పంచ్ నరేష్ మండల కో ఆప్షన్ మెంబర్ జావిద్ గ్రామశాక అధ్యక్షుడు రాంశంకర్ ఎంఎం ఎ డైరెక్టర్ సురేష్ మోతె గ్రామ సర్పంచ్ స్వప్న రాజేశ్వర్ రెడ్డి గ్రామ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఇటిక్యాల అంగన్వాడి సెంటర్లో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అంగన్వాడి 4వ సెంటర్లో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలతో ఆటపాట నృత్యాలు వివిధ వేషధారణలతో వేడుక చేయడం జరిగింది.. అనంతరం పిల్లలతో కేక్ కటింగ్ చేయించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు పార్వతి, సువర్ణ, బుజ్జమ్మ, సుజాత, అనురాధ, సహారా, మరియు ఆశా కార్యకర్త వనిత మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## ఘనంగా వివేకవర్ధినిలో ఉపాధ్యాయ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14రాయికల్ పట్టణంలోని ఉపాధ్యాయ దినోత్సవాన్ని వివేకవర్ధిని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు, విద్యార్థులే ఉపాధ్యాయు లై విద్యా క్రమశిక్షణ నైపుణ్యంతో కూడిన నేర్చుకునే విధానం గూర్చి తెలిపారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆహుతలను అలరించాయివిద్యార్థులు వివిధ నాటక మరియు పాటల నృత్య ప్రదర్శన ద్వారా ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చాటిచెప్పారుఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కైరం సత్యం మాట్లాడుతు క్రమశిక్షణ తో కూడిన విద్య వలన విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు అని అన్నారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు



## అల్లిపూర్ లో 70 వ అఖిల భారత సహకార వారోత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1470 వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., అల్లిపూర్ కార్యాలయ అవరణములో సంఘ కార్యదర్శి తుంగతుర్తి ఉపేందర్ రావు సహకార పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో సంఘ సిబ్బంది , సురేష్ గంగాధర్ నాగరాజు శివతేజ మరియు రైతులు పాల్గొన్నారు...



## హయత్ నగర్ సీతారామపురం కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కమల సుధీర్ రెడ్డి
## చేనేత నాయకుడు అట్టిపాముల విజయ్ కుమార్ ఇంట్లో మగ్గం నేసిన కమల సుధీర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిహయత్ నగర్ సీతారామపురం కాలనీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి కమల సుధీర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు సీతారామపురంకాలనీలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఐటిపాముల విజయకుమార్ ఇంట్లో పట్టుచీరల తయారీపై చీరల మార్కెట్ ఎలా ఉంది అని చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మగ్గం నేసి చేనేత కార్మికులను ఆకట్టుకున్న కమల సుధీర్ రెడ్డి సందర్భంగా ఐటిపాముల విజయకుమార్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఘన విజయం సాధిస్తారని కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి సంక్షేమం ఉచిత కరెంటు కేసీఆర్ భీమా బంగారు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు ప్రజలు" స్కాంలా కాంగ్రెస్ కావాలా.! సంక్షేమ కెసిఆర్ ప్రభుత్వం కావాలా తెలుసుకోవాలని అన్నారు విజయ్ కుమార్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుధీర్ రెడ్డి విజయ దుందుభి మోగించడం ఖాయం అన్నారు తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక కార్యదర్శి ఐటిపాముల విజయకుమార్



## బుగ్గారం పట్టణ యూత్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: నవంబర్ 14:బుగ్గారం మండల కేంద్రం లో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్పూర్ తిరుపతి ఆధ్వర్యంలో పట్టణ యూత్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది యూత్ అధ్యక్షులు గా నగునూరి నర్సగౌడ్ చినన్న బీసీ సెల్ అధ్యక్షులు గా ఇల్లందుల స్వామి ఎస్సీ సెల్ అధ్యక్షులు గా దూడ రాజు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేముల సుభాష్,ఓయూ జేఏసీ అధ్యక్షులు కండ్లే మదన్,రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిట్ల విజయ్ మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ అసెంబ్లీ నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజిత్ కుమార్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెంటం శ్రీధర్ గోవిందుల రమణ మరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి తాడేపు లింగన్న నగునూరి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు





## ఫుల్ జోష్ లో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న కుంభం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట, గోల్నేపల్లి గ్రామాల్లో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారేంటి పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని,చేతి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు,వివిధ పార్టీలకు చెందిన పలువురు కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,విద్యార్థి, యువతకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, అన్ని వర్గాల అభ్యున్నతికై పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని కోరారు,ఈకార్యక్రమంలో మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

## ఎమ్మెల్యేపైళ్ళశేఖర్ రెడ్డి సమక్షంలో చేరికలు.

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారి మహేష్ కుమార్ గుండు శీను మీసాల సైదులు మీసాల గణేష్ బంగారి వెంకటేష్ బంగారి ప్రవీణ్ కుమార్ మన సుజల జాత పైళ్ళశేఖర్ రెడ్డి సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు స్వామి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మీసాల స్వామి, గ్రామ సర్పంచ్ మీసాల శేఖర్ బీ ఆర్ ఎస్ నాయకుల సమక్షంలో చేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా నెహ్రూ జయంతి

చిట్యాల వార్తా మిర్రర్:నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో మంగళవారం రోజున భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా కూడా జరుపుకోవడానికి గల కారణాలను చిన్నారులకు వివరించడం జరిగింది విద్యార్థులందరికీ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలను నిర్వహించారు. అలాగే మిఠాయిలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అధ్యాపక బృందం నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, షమీం ఉన్నిసా బేగం, యాకారి యాదయ్య, ఎస్ జ్యోతి, వి సుధారాణి, జుబేదా, స్వాతి, ధనలక్ష్మి, రమాదేవి, మౌనిక, ప్రసన్న, ఆసియా, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.



## పలు భవిత విద్యా కేంద్రంలో బాలల దినోత్సవం వేడుకలు

## ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు

చిట్యాల వార్తా మిర్రర్:ఈ రోజు భవిత విద్యా వనరుల కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక విద్యార్థులు వివిధ వేష ధారణ వేసుకొని ప్రదర్శన చేశారు. భారత మాత, ప్రిన్సెస్, నెహు, గాంధీ మహాత్మా, పెళ్ళి కొడుకు వేష ధారణ వేశారు. ఈ పోటీల్లో పాల్గొన్నా ప్రత్యేక విద్యార్థులకు స్వీట్స్ మరియు బహుమతులను హైదరాబాద్ కు చెందిన ఎన్ ఎస్ ఆర్ డెవలపర్ అధినేత నల్లమల్లి శ్రీనివాస్ అందచేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, వరలక్ష్మి, సరిత, సి ఆర్ పి జాన్, ప్రవళిక మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. భవితా సెంటర్లో ఘనంగా బాలల దినోత్సవంనల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల భవిత సెంటర్లో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని గ్రీన్ గ్రోవ్ స్కూల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దివ్యాంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నాము తెలియజేసి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు. వాళ్ళ మానసిక స్థితిని బట్టి ఎలాంటి విద్యను అందిస్తున్నారు ఏ విధంగా వారిని అభివృద్ధి చెందించాలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా వివరించారు అనంతరం గ్రీన్ గ్రోవ్ పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి ప్రత్యేక అవసరాల గల పిల్లలకు అవసరమయ్యే వస్తువులను పంపిణీ చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, చిట్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి స్లివమ్మ ,బాదం బిక్షపతి, విజయలక్ష్మి, గ్రీన్ గ్రోవ్ ఉపాధ్యాయులు అనిత , ఎం డి నేహా, గంగపురం రాము , కూనురు మధు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు




## రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని ప్రగతిభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన

### తెలంగాణ గౌడ సంఘం నాయకులు పల్లె

### లక్ష్మణరావుగౌడ్-నాచగోరాజయ్య గౌడ్ -బద్దం ధనంజయ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిప్రగతి భవన్ లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పూల బొకేను అందజేశారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావుగౌడ్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాచాగోని రాజయ్య గౌడ్, బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుల తో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు ప్రతి జిల్లాలో పర్యటనలు చేసి గౌడ కార్మికులను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ్ అన్నలకు అందజేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని తెలియపరచాలనిఅలాగే మన బిఆర్ఎస్ పార్టీ గౌడ కులస్తుల కోసం తీసుకొచ్చిన పథకాల గూర్చి విస్తృతంగా ప్రజలకు వివరించలని పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ బద్దం ధనంజయ గౌడ్ నాచగోని రాజయ్య గౌడ్ కు మంత్రి సూచించారు. మంత్రి హరీష్ రావు సూచనకు స్పందిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కమిటీ తెలంగాణ వ్యాప్తంగా పర్యటిస్తామని గౌడ కులస్తులకు ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ప్రజలకు తెలియపరుస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు గౌడ్ బద్దం ధనంజయ గౌడ్ నాచగోని రాజయ్య గౌడ్



## ఓబిఎస్ డిగ్రీ కళాశాలకు అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డు

ఉప్పల్: నవంబర్ 14: ( వార్త మిర్రర్ న్యూస్ ): ఉప్పల్ పరిధి హబ్సిగూడ లోని (ఓబిఎస్) ఒమేగా బిజినెస్ స్కూల్ డిగ్రీ కళాశాలకు 2022 – 2023 విద్యా సంవత్సరానికి గాను అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణ కవిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్యు రిపబ్లిక్ సీఈవో ఎస్ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణ కవిత మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. కళాశాల యొక్క అంకితభావాన్ని ప్రదర్శించే పాఠ్య ప్రణాళిక వెలుపల సర్టిఫికేషన్ కోర్సులను అందించడంలో అత్యుత్తమ సాధనకు అవార్డు లభించదని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ నాగ మోహన్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కసిరెడ్డి మాలతి రెడ్డి.. ప్రిన్సిపాల్ కృష్ణ కవితను అభినందించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు రవిశంకర్, తేజస్వి పాల్గొన్నారు.




## గౌతమ ఉన్నత పాఠశాల లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి : నవంబర్ 14: బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గౌతమ హైస్కూల్గోవింద్ పల్లె లో ఘనంగా జరిగాయి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌతమ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఉపాధ్యాయులకే బోధన చేసి అందరిని ఆకట్టుకున్నారు ఆంగ్లంలో తెలుగులో విద్యార్థులు బోధించిన పాటాలను శ్రద్ధగా విన్న ఆ పాఠశాల చైర్మన్ కంది కైలాసం అన్నపూర్ణలు విద్యార్థులను అభినందించారు నవంబర్14 ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులను మించి విద్యార్థుల ప్రతిభ అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు పోషకులు విద్యార్థులు ఉన్నారు




## మధుమోహ దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ డయాబెటిక్ ఇండో క్రేన్ సెంటర్లో ఉచిత వైద్య పరీక్షలు

ఎల్బీనగర్ ,14 నవంబర్ మధుమోహ దినోత్సవం సందర్భంగా వనస్థలిపురం లోని శ్రీకృష్ణ డయాబెటిక్ ఎండోక్రెన్ సెంటర్లో మంగళవారం ఉచిత బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. డయాబెటిక్ కేర్ అసోసియేషన్ మరియు డయాబెటిక్ ఎండోక్రెన్ సెంటర్ ఎండి ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో మధుమోహ వ్యాధిపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది మధుమోహ వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ మధుమోహ వ్యాధి వైద్యులు డాక్టర్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ సమతుల్యమైన ఆహారం క్రమం తప్పకుండా వ్యాయామం బరువును అదుపు తప్పకుండా ఉంచుకో గలిగితే మధుమోహ వ్యాధి వారికి ఎలాంటి సమస్యలు ఉండవని వెల్లడించారు. డయాబెటిస్ వ్యాధిని ముందుగా గుర్తించి వాటికి తగ్గట్లుగా చికిత్స తీసుకున్నట్లయితే వాటి వల్ల రాబోయే కాలంలో వచ్చే రోగాలను అదుపు చేయ వచ్చని సూచించారు. ముందస్తుగా ఈ వ్యాధిని గుర్తించి అందుకు తగ్గట్లుగా చికిత్స తీసుకున్నట్లయితే గుండె, కిడ్నీ , నరాల సమస్య నుండి పరిరక్షించు కోవచ్చు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, డయాబెటిక్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 14. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాదాపూర్ ఆధ్వర్యంలో కోరుట్ల మండలం లోని సర్పరాజుపూర్ గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును సోమ వారం కో ఆపరేటివ్ దత్తత అధికారి వేణు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ మహేందర్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన బిజెపి నాయకులు

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 14 : మహేశ్వరం మండలం హర్షగూడ తాండ బిజెపి పార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన వారిలో బీజేపీ ముఖ్య నేతలు ఎన్ మధు,ఎన్ మల్లేష్,పెండ్యాల పవన్ కుమార్,సుధీర్ ఆధ్వర్యంలో వారి అనుచరులు ఉన్నారు.మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,చూసి రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ గెలుపు తప్పనిసరి అన్నారు.



## ప్రజలు అవకాశం ఇస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

### మాజీ ఎంపీ,హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్

### తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని సంపత్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 15 సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి రావడం కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తాం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ద్వారా ఉచిత విద్యుత్, 2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు 15000/- రూపాయలు, కౌలు రైతులకు 12000/- రూపాయలు, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అను సంధానం చేసి వ్యవసాయాన్ని పండుగ చేస్తాం,గృహ జ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని,మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500/- రూపాయలు అందిస్తామని,చేయూత పథకం ద్వారా వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, వికలాంగులకు మరియు బీడీ కార్మికులకు ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ 4000/- రూపాయల పెన్షన్ అందిస్తామని,యువ వికాసం ద్వారా విద్యార్థులకు ఫీజ్ రీ ఇంబర్స్మెంట్ అందించి పేద విద్యార్థులందరికీ ఉచిత ఉన్నత విద్యను అందించి 5 లక్షల రూపాయల వరకు విద్యార్థులకు అందిస్తామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఏటా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు.ఈ ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీలు ఇచ్చి ప్రతి ఇంటికి ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు కల్పిస్తాం అని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బోయిని సంపత్, ఉపాధ్యక్షుడు పులి రాజు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిచేర్ల సంపత్ కుమార్,కాంగ్రెస్ నాయకులు రేవోజు మహేందర్, వెల్ది చంద్రశేఖర్, యాటెల్లి రాజమౌళి, ముదిరాజ్ సంఘం సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## దమ్మున్న ముఖ్యమంత్రి

## కావాలా ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి కావాలా

### నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల

### రోడ్ షో లో మంత్రి కేటీఆర్ సూటి ప్రశ్నలు

### వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధి చేశాను

### ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

### పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

### గుత్తా అమిత్ రెడ్డి, చెరుకు సుధాకర్ గౌడ్

### భారీ సంఖ్యలో హాజరైన గులాబీ శ్రేణులు

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీలో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ రోడ్ షో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు మద్దతుగా మంత్రి కేటీఆర్ రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది ప్రజలు అడుగడుగునా కెటిఆర్ రోడ్ షోకు బ్రహ్మరథం పట్టారు రోడ్ షో లో భాగంగా చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయం వద్ద సభలో కేటీఆర్ తన ప్రసంగాన్ని ప్రజలకు తెలియజేశారు కేటీఆర్ మాట్లాడుతూ ఎలక్షన్ రాగానే గందరగోళ పడవద్దు అన్ని ఆగమాగం కావద్దని, ఎలక్షన్లు అనగానే సంక్రాంతికి గంగిరెద్దులోలు వచ్చినట్టు జనంలో లేని కాంగ్రెస్ బిజెపి వాళ్లు వచ్చి ఓటు అడుగుతారని విమర్శించారు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు తెలివైన వారిని కరెంటు కావాలా, కాంగ్రెస్ పార్టీ కావాలా అని ప్రశ్నించారు తెలంగాణ రాకముందుకు కరెంటు పరిస్థితి ఇలా ఉండేది ప్రస్తుతం ఎలా ఉంది అని అన్నారు 24 గంటలు కరెంటు ఇస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ కావాలంటే టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి గెలిపించాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలి అని అన్నారు. 24 గంటల కరెంటు ఇవ్వనందుక, సాగునీరు, ఇంటింటికి త్రాగునీరు ఇవ్వనందుకా, ఆసరా పింఛన్లు ఇవ్వనందుకా, రైతుబంధు, రైతు బీమా పథకాలు, అమలు చేయనందుకా ఎందుకు ఓటు వెయ్యాలని అడిగారు మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మహిళలకు సౌభాగ్య లక్ష్మి, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పేదలకు, 16 వేల వరకు రైతుబంధు పథకం, ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా తదితర నూతన పథకాల కోసం బి ఆర్ యస్ పార్టీ ని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూనకిరేకల్ నియోజకవర్గంలో తనను ఒడగొట్టడం కోసం అరాచక శక్తుల్ని ఒకటయ్యాయని అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గ ప్రశాంతంగా ఉంచాలని ప్రజలకు తెలుసునని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి లా సహకారంతో నియోజకవర్గానికి వేలకోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి భువనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి గుత్తా అమిత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ గౌడ్ నకిరేకల్ నియోజకవర్గ చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు భారీగా హాజరై రోడ్ షో ను విజయవంతం చేశారు



## ప్రజా దీవెన సభ స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ సమీపంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా దీవెన సభ స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని కోరారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలిపే లక్ష్యంగా సభను విజయవంతం చేయాలని తెలిపారు మండల కాంగ్రెస్ నాయకులు సంస్థాన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు సభ స్థలాన్ని పరిశీలించారు



## ఎమ్మెల్యే పైళ్ళ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకి ఆకర్షితులై ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో 30 మంది వివిధ పార్టీల నుండి చేయడం జరిగింది వీరికి గులాబీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత సర్పంచ్ గరిసె నరసింహా నరసమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ వార్డు నెంబర్ పల్సం సదానందం వసంత, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని ప్రగతిభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన

### తెలంగాణ గౌడ సంఘం నాయకులు పల్లె లక్ష్మణరావుగౌడ్ -బద్దం ధనంజయ గౌడ్- నాచగోని రాజయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిప్రగతి భవన్ లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పూలే బొకేను అందజేశారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావుగౌడ్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు , బద్దం ధనుంజయ్ గౌడ్ నాచగోని రాజయ్య గౌడ్ ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుల తో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు ప్రతి జిల్లాలో పర్యటనలు చేసి గౌడ కార్మికులను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ్ అన్నలకు అందజేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని తెలియపరచాలనిఅలాగే మన బిఆర్ఎస్ పార్టీ గౌడ కులస్తుల కోసం తీసుకొచ్చిన పథకాల గూర్చి విస్తృతంగా ప్రజలకు వివరించలని పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ బద్దం ధనంజయ గౌడ్ నాచగోని రాజయ్య గౌడ్ కు మంత్రి సూచించారు. మంత్రి హరీష్ రావు సూచనకు స్పందిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కమిటీ తెలంగాణ వ్యాప్తంగా పర్యటిస్తామని గౌడ కులస్తులకు ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ప్రజలకు తెలియపరుస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ గౌడ్ నాచగోని రాజయ్య గౌడ్ తెలిపారు



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ యువకులు పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 14:మెట్ పల్లి పట్టణంలోని సుల్తాన్ పురకు చెందిన సుమారు 50 మంది మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్గ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జువ్వాడి నరసింగ్గరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నరసింగ్గరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని ఇప్పటివరకు ఉన్న ఎమ్మెల్యే చేసిందేం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు న్యాయవాది మహమ్మద్ రజాక్, పటేల్, రహమత్, షాదుల్లా, కలీం జానీ, ఎండి జుబేర్, ఎండి షాకీర్, ఎండి గఫూర్, షేక్ ఇలియాస్, మహమ్మద్ షోహెబ్, ఎండి ఫాజిల్, ఎండి ఆశ్రార్, తదితరులు పాల్గొన్నారు



## క్రమశిక్షణ తోనే సామాజిక విజ్ఞానం మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 14:క్రమశిక్షణ తోనే విద్యార్థులకు సామాజిక, న్యాయ విజ్ఞానం లభిస్తుందని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం పిల్లల దినోత్సవం సందర్భంగా మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్ని అధిరోహిస్తారని అన్నారు. చిన్నప్పటి మంచి అలవాట్లతోనే పెద్దయ్యాక మంచి గుర్తింపుని తీసుకువస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఒజ్జెల శ్రీనివాస్, న్యాయవాదులు గడ్డం శంకర్ రెడ్డి, బక్కూరి రమేష్, నల్ల రాజేందర్, కోల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ ఎస్సీ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడేది బిజెపి పార్టీ మాత్రమే

### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నేబోయిన రాము యాదవ్

అడ్డగూడూరు నవంబర్ 14 ( వార్త మిర్రర్ న్యూస్)బీసీ ,ఎస్సీ అనగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడేది బిజెపి పార్టీ మాత్రమేనని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నేబోయిన రాము యాదవ్ అన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కోసం ఆయన అడ్డగూడూరు మండలంలోని జానకిపురం, చిన్న పాడిశాల , చౌల్ల రామారం ,కంచనపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని, కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం అత్యున్నత స్థాయికి ప్రధాని మోడీ తీసుకెళ్లారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని రానున్నది రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమేనని బిజెపి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రాయ్య ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కడియం సోమన్న ,అసెంబ్లీ కో కన్వీనర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ననుబోతు సైదులు, బూత్ అధ్యక్షులు యాదగిరి ,వివిధ గ్రామాల అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన సరోజనమ్మ డాక్టర్ సంజయ్ ని అత్యధిక మెజార్టీ కల్పించాలి

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 14:మెట్ పల్లి పట్టణంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి కల్వకుంట్ల సరోజనమ్మ తనయుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రచారం చేశారు ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు లబ్ధి పొందే పథకాలను చేపట్టారని ఇప్పుడు కొత్తగా ప్రకటించిన పథకాలను వచ్చే ఐదేళ్లలో 5000 పింఛన్ పెరుగుతాయని వివరిస్తూ నియోజకవర్గంలో కల్వకుంట విద్యాసాగర్ రావు ఎంతో అభివృద్ధి చేశారని ఇప్పుడు తన కుమారుడిని డాక్టర్ సంజయ్ ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, వార్డు ఇన్చార్జి గజం లక్ష్మీ రవి, కౌన్సిలర్స్ ఏనుగందు వనజ, వుజా గిరి లక్ష్మి, భీమనాతి భవాని, కో ఆప్షన్ గైని లావణ్య, నాయకులు జియా ఉల్ హఖ్, పారిపెల్లి రమేష్, పిప్పర శేఖర్, ఆకుల లక్ష్మి, జరుపుల భారతి, గజం రవి, వేముల తార, ప్రభాకర్ రాయల్ నాయక్, టిఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు



## బధిరుల పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి

మిర్యాలగూడ, నవంబర్ 14:- ( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం ప్రభుత్వ బధిర ఆశ్రమ పాఠశాలలో బాలల దినోత్సవం, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి మిర్యాలగూడ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పూలమాలలు వేసి నివళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలు, వారి అభిలాష మేరకు బాలలు క్రమశిక్షణతో ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో ఉన్న శక్తి నీ వెలికి తీసి దేశ అభవృద్ధికి పాటుపడాలని కోరారు. బధి రులమని అధైర్య పడకుండా చదువులో, క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీతారామరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ కార్యదర్శి గాయత్రి పాల్గోన్నారు.



## గాదరి కిషోర్ కుమార్ గెలుపే లక్ష్యంగా చౌళ్లరామారంలో గడప గడపకు ప్రచారం

అడ్డగూడూరు నవంబర్ 14 ( వార్త మిర్రర్ న్యూస్)చౌళ్లరామారం గ్రామంలో అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం ఇంటింటికి కారు గుర్తు అనే నినాదంతో బిఆర్ఎస్ పార్టీ, మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు.



## గడపగడపకు యువజన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గురునాథ్ పల్లి మొగిలిపాక గ్రామాలలో గడప గడపకు యువజన కాంగ్రెస్ నినాదంతో,ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి ఇంచార్జ్ వేలిమినేటి సురేష్ హాజరు కావడం జరిగింది, క్యాంపెనింగ్ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను 6 గ్యారెంటీ పథకాలను ప్రచారం చేయడం జరిగింది, భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తోగెలిపించాలనిఅదేవిధంగా రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి రెండు లక్షల రైతు రుణమాఫీ వరి పంటకు కనీస మద్దతు ధరకు బోనస్ 500 రూపాయలు అదేవిధంగా కౌలు రైతులకు రైతు బంధు 12000 వేల రూపాయలు భూమి ఉన్న రైతులకు సంవత్సరానికి 15000 రైతు బంధు ప్రతి రైతుకు ఇస్తామని చెప్పారు,రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి,అని, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తెలియజేసి ప్రతి ఒక్క ఓటర్ మహాశయులను వేడుకున్నారు,రాష్ట్ర ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ వైపు,ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యద బత్తిని వరుణ్ గౌడ్, అవనగంటి వెంకటేష్,చేగురి బాలకృష్ణ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొంతం నవీన్, చిన్నపాక నరేందర్, పట్టణాధ్యక్షుడు పుస్కూరి లింగస్వామి మండల ఉపాధ్యక్షులు నారి శ్రీకాంత్ ఎండి సయ్యద్ బాబా మండల ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి మైసూర్ల నవీన్,మల్లేష్ శివ గౌడ్,చేగూరి సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

### మీ బిడ్డనై వస్తున్నా అశీర్వదించండి అండగా ఉంటా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం, వార్త మిర్రర్, నవంబర్,14 మీ బిడ్డనై వస్తున్న ఆశీర్వదించండి అండగా ఉంటానని కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కేశవపురం వేణుగోపాలపురం బృందావనపురం నడిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూతెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని, బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు 24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారో, 3 గంటల కరెంటు ఇస్తామంటున్నా కాంగ్రెస్‌కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించి, నిర్ణయం తీసుకోవాలన్నారు. మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి సురక్షితమై తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని గుర్తు చేశారు. గతంలో రైతులు కరెంటు, ఎరువులు, విత్తనాల కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని గుర్తుచేశారు.ప్రస్తుతం రైతులకు ఆ పరిస్థితి లేదన్నారు రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతుబీమా, రైతుబంధు, ఉచిత కరెంటును ఎందుకు అమలుచేయడం మరోసారి గెలిపిస్తే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 అందించనున్నట్లు తెలిపారు. రూ.400కు గ్యాస్ సిలిండర్‌ను అందిస్తారన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్లు గోసుల రాజేష్ , పుట్టా రమేష్ , బిఆర్ఎస్ నాయకులు పాలడుగు ప్రసాద్, దేవబత్తిని సురేష్ ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, మారుతి ఉపేందర్,బడేటి చంద్రయ్య,చలపతి,పాటకోట్ల నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, ఉపేందర్ బొల్లం శీను దున్న సుధాకర్ దాసరి శీను ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం ,వార్త మిర్రర్, నవంబర్,14మండల కేంద్రంలోని ఎస్వీఆర్ టెక్నో స్కూల్లో మంగళవారం ఘనంగా స్వపరి పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాసాని ఉపేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రాథమిక దశ నుండి నైతిక విలువలపై అవగాహన కల్పించాలి

## న్యాయ సేవ అవగాహన సదస్సులో న్యాయమూర్తి లీగల్ సర్వీస్ అధికారి రాజగోపాల చారి




వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి :నవంబర్ 14: జగిత్యాల ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా న్యాయ సేవల అవగాహన సదస్సువిద్యార్థులకు న్యాయ శాస్త్రం పట్ల కనీస అవగాహన ఉండడంలో పాటు వాటిలోని విషయాలపట్ల శ్రద్ధ వహించి అమలు పరచడం ద్వారా ఉత్తమమైన జీవితాన్ని గడపడంలో పాటు మంచి గుర్తింపు లభిస్తుందని శ్రీ ప్రసాద్ న్యాయమూర్తి లీగల్ సర్వీస్ అధికారి మరియు కార్యదర్శి సబ్ జైల్ డాక్టర్ రాజగోపాల చారి డైరెక్టర్ లోకదార మరియు ఇతర న్యాయమూర్తులతో కలిసి స్థానిక శివవీధిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి న్యాయ సేవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి నైతిక విలువల పట్ల అవగాహన కల్పించడంతోపాటు వాటిని ఏ విధంగా పాటించాలో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు నేటి సమాజంలో చాలామంది విద్యార్థులు మరియు యువత అవగాహన లేకపోవడం వలన పలు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దీనివల్ల ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారని మరియు దేశం మీద ప్రభావం చూపుతుందని చెప్పారు ప్రతి ఒక్కరూ న్యాయ శాస్త్రంలోని విషయాలను విధిగా తెలుసుకోవాల్సిన అవసరం భారతదేశంలోని ప్రతి పౌరునికి ప్రాథమిక విధులను స్ఫూర్తిదాయకంగా నిర్వహించి నేడు చాలా మంది ప్రాథమిక విధుల పట్ల మరియు హక్కుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని పలు సందర్భాల్లో వాటిని విస్మరించడం ద్వారా అభివృద్ధిని కోల్పోతున్నామని చెప్పారుప్రధానంగా మహిళలు వారికి వారే సంరక్షించుకోవాలని సూచించారు నేడు చాలామంది జీవితం పట్ల అలసత్వం వహిస్తూ పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని మరియు నేరాలకు సైతం అలవాటు పడుతున్నారని చెప్పారు యువత బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా కుటుంబ ప్రతిష్టను భంగం కలిగించడం సమంజసం కాదని కావున ప్రతి ఒక్కరు ఉత్తమంగా ముందంజలో ఉండాలని ముంచే ప్రవర్తించాలని కోరారుఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎటువంటి రక్షణ సహాయం అవసరం లేదని వారికి వారే రక్షించుకునే సామర్థ్యం ఉన్నారని మరియు విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో విధేయతతో వెలగడం చాలా మంచి పరిణామం అని భవిష్యత్తు అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు విద్యార్థుల భవిష్యత్తుపై అహర్నిశలు కృషి చేస్తూ విద్యారంగానికి వన్నెతెచ్చినటువంటి రాష్ట్రంలో విద్యా రంగంలో అగ్రగామిగా చేస్తున్న డాక్టర్ వి నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో చంద్రమోహన్ న్యాయవాది విజయలక్ష్మి న్యాయవాది సతీష్ న్యాయవాది పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# నా ధైర్యం మీరు... మీ కోసం కొట్లాడుతా

### బిజెపికి ఓటేసి గెలిపిస్తే తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తం

### వాస్తవాలను వివరించేందుకే బీజేపీ గడప గడపకు ప్రచారం

### బీజేపీ జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బోగా శ్రావణి ప్రవీణ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14: నా ధైర్యం మీరు.. నన్ను ఆదరించి, అవకాశం కల్పిస్తే మీకోసం, మన హక్కుల కోసం నియోజకవర్గం అభివృద్ధి కొట్టాడుతానని బిజెపి నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ బోగా శ్రావణి ప్రవీణ్ అన్నారు. రాయికల్ మండలంలోని అయ్యోధ్య, ఉప్పుమడుగు, కుమ్మరిపల్లి రాజ్ నగర్, గ్రామాల్లో గడప గడప కి బిజెపి కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి గారు మాట్లాడుతూ.... ఓట్ల పండగ వచ్చింది కాబట్టి అన్నీ పార్టీల నాయకులు వస్తారని, ప్రజల కోసం పనిచేసే పార్టీని ఆదరించాలని కోరారు. తెలంగాణ పల్లెల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్నో నిధులు వస్తున్నయని వాటి వివరాలు మీరంతా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను గెలిపిస్తే మహిళలు బస్ లో ఫ్రీ గా వెళ్లొచ్చు అని చెప్తున్నారని, కానీ అయ్యోధ్య గ్రామానికి బస్ లేనప్పుడు ఉచిత ప్రయాణం ఎట్లా చేస్తారని గ్రామస్తులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కేవలం రైతు బంధు ఇచ్చి, తరుగు పేరుతో బీఅర్ఎస్ ప్రభుత్వం రైతులను దోపిడీ చేస్తుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు వచ్చి, రిబ్బన్ కటింగ్ చేసి వెళ్లడం తప్ప, ఏనాడైనా రైతుల గురించి మాట్లాడారా? అటు తొంగి చూశారా? అలాంటప్పుడు కారు గుర్తు కు ఓటయమని ఏలా అడుగుతారో ప్రజలే ఆలోచించాలన్నారు. బిజెపి ఎంపీ అర్వింద్ ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు తెచ్చారని, ప్రస్తుతం ముత్యం పేట్ చక్కర ఫ్యాక్టరిని తెరిపించేందుకు సైతం మళ్ళీ బండ్ పేపర్ రాసిచ్చారని గుర్తు చేశారు. తనను గెలిపిస్తే తరుగు లేకుండా వడ్ల కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపట్టే బాధ్యత నాదని శ్రావణి హామీ ఇచ్చారు. రైతులు బిజెపిని ఆదరించాలన్నారు. ఇతర పార్టీలకు ఓటేస్తే పెన్షన్ పోతుందని బీఅర్ఎస్ నాయకులు ప్రజలను భయభ్రంతులకు గురి చేస్తున్నారని ఆరోపించిన శ్రావణి, ఎంపీ గా ప్రస్తుత ఎమ్మెల్సీ కవిత ఒడితే పెన్షన్ లు బంద్ అయ్యాయా అని ప్రశ్నించారు. బిజెపి అధికారం లోకి వస్తే పథకాలు కొనసాగించడం తో పాటు, రెట్టింపు అవుతాయని గమనించాలని కోరారు. అయ్యోధ్య గ్రామంలో కనీసం మౌలిక వసతులు కల్పించడం లేదని గ్రామ ప్రజలు గోస పడుతున్నారని, రాష్ట్రం ప్రభుత్వం నిధుల విడుదల చేయకపోవడంతో కేంద్రం నిధులతో గ్రామ పంచాయితీల్లో పాలనా సాగుతుందని గమనించాలని కోరారు. పొదుపు సంఘాల్లో ముద్ర, వీధి వ్యాపారులకు లోన్ లు మోదీ సర్కార్ ఇస్తుందని, మరి దళిత, బిసి, మైనారిటీ బంద్ లు అయ్యోధ్య గ్రామంలో ఎంత మందికి వచ్చాయో ఆలోచించాలన్నారు. కేంద్రం నిధులు ఇస్తుందని బీఅర్ఎస్ నాయకులు ఎక్కడ చెప్పడం లేదని, ప్రజలు బిజెపి ని మెచ్చుకుంటారనే అక్కసుతో మోదీ పేరు గాని, కేంద్రం ప్రభుత్వం గురించి గానీ చెప్పడం లేదన్నారు. ఈ గ్రామానికి జనవరి నుంచి ఇప్పటి వరకు 18లక్షలు 2వేలు ఇస్తే .రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1.90 వేలు ఇచ్చిందని గుర్తు చేశారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం నిధులు విడుదల చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పైసలు ఆ లక్ష ఎక్కడ ఖర్చు పెట్టారో మీరే ఆలోచించాలన్నారు. బీఆరెస్ నాయకులు మధ్యలో ఉన్నోళ్ల జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు.వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు బిజెపి ప్రతినిధులుగా మేము మీ దగ్గరికి రావడం జరిగిందని ఆడబిడ్డ కు ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం ఇచ్చిన బిజెపి పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి, బూతు అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ధర్మరాజు, ఉపసర్పంచ్ ఏనుగు రవీందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సుజాత, మండల ఉపాధ్యక్షులు పసుపునురి శ్రీనివాస్, కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కోరే రాజ్ కుమార్, బూత్ అధ్యక్షులు కంచర్ల అంజన్న, గ్రామ శాఖ అధ్యక్షులు భారతపు రాజు, వార్డు మెంబర్ తిరుపతి, సిరిపురం గంగాధర్, మిట్టపల్లి మహేష్ పసుపునూరి రాజేష్, జైనారపు భీమన్న, తాటిపల్లి రాజేశ్వర్ రెడ్డి, జలపతి, గుగులోతు రవి, జవహర్ లాల్, శీను నాయక్, రమేష్ నాయక్, రైడర్స్ యూత్ సభ్యులు మరియు కుమ్మరిపెల్లి గ్రామ శాఖ సభ్యులు, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కేసీఆర్ సర్కార్ వస్తేనే సంక్షేమం...అభివృద్ధి

### కాంగ్రెస్ వస్తే కరంటు లిఉండదు...పథకాలు ఉండవు

### అన్ని వర్గాలను వృద్ధి లోకి తెచ్చినం...ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్



వార్త మిర్రర్ రాయికల్/సారంగాపూర్ ప్రతినిధి నవంబర్ 14రూ. 200 ఉన్న పెన్షన్‌ను రెండు వేలు చేసిన కేసీఆర్‌కు ఐదు వేలు చేసుడు తెల్వదా...వీసమెత్తు లాభం చేయని కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దుసారంగాపూర్ మండలంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంపదేండ్లలో రాష్ట్రంలోని అన్ని వర్గాలను సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారని, మరో మారు కేసీఆర్ సర్కారు వస్తేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందుతాయని, కాంగ్రెస్కు ఓటేస్తే కరంటు ఉండదని, కాలిపోయిన మోటార్లే దిక్కవుతాయని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని సారంగాపూర్ మండలంలోని పోతారం, బట్టపెల్లి, సారంగాపూర్, మ్యాదారంతండా, భీంరెడ్డిగూడెం, రేచపెల్లి, లచ్చానాయక్‌తండాల్లో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ మంగళవారం మాజీ మంత్రి రాజేశంగౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు పేదలకు ఏమీ చేయలేదని కొందరు పెద్దలు మాట్లాడుతున్నారని, ఒక్క సారి పల్లెలు, పట్టణాలకు వెళ్లి ప్రభుత్వాసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాలు, గర్భినీలు బాలింతలు అందుకుంటున్న న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు, ఆడబిడ్డల పెండ్లిల్లకు అందుతున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు అందుతున్న పింఛన్, సీసీ రోడ్లు, తారు రోడ్లు, డ్రైనేజీలు, చెరువుల్లో ఉన్న నీరు, 24 గంటల నిరంతర కరంటు, పండుతున్న పంటలు, సర్కారు బడుల్లో మౌళిక వసతులు, ఇంగ్లీష్ మీడియంలో చదువులు, సన్నబియ్యంతో మద్యాహ్న భోజనం, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు, కార్యక్రమాలను చూసి మాట్లాడాలన్నారు. కుల సంఘ భవనాల నుండి సర్కారు బడి, ఆలయాల వరకు, పుట్టిన పిల్లల నుండి ఆడబిడ్డల వివాహాల వరకు అన్ని వర్గాల ప్రజలను సమానంగా అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అందించామన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ. 200 ఉన్న పెన్షన్‌ను తెలంగాణ తెచ్చిన సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో రూ. 2వేలకు పెంచారని, మరో సారి అధికారంలోకి వస్తే పెన్షన్‌లను రూ. 5వేలకు పెంచుతాడన్నారు. మాది పనిచేస్తున్న ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారాలను నమ్మి మోసపోవద్దన్నారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ ఇస్తామంటున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరంటు కాదు...కాలిపోయిన వ్యవసాయ విద్యుత్ మోటార్లే మనకు దిక్కవుతాయన్నారు. సమైఖ్య రాష్ట్రంలో బట్టపెల్లి పోతారంలో కేవలం మూడు ట్రాన్స్??ఫార్మర్లు ఉంటే గడిచిన పదేండ్లలో ఎనిమిది కొత్త ట్రాన్స్??ఫార్మర్లు బిగించామన్నారు. సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి పేదలకు భారం చేశారని, పెంచిన సిలిండర్ ధరలు తగ్గించాలని జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తే నా పక్కనే కూసున్న జగిత్యాల మున్సిపల్ చేర్‌పర్సన్ మోడీ డౌన్‌డౌన్ అంటూ నినదించి నేడు బీజేపీ జెండా పట్టుకుని తిరుగుతుందన్నారు. కేంద్రం పెంచిన సిలిండర్ ధరలను కరోనా వల్ల కేసీఆర్ తగ్గించలేకపోయారని, కాని వచ్చే రోజుల్లో సిలిండర్‌ను రూ. 400కే అందిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో తరుగు పేరుతో మిల్లర్లు చేస్తున్న మోసాలను ఆనాడే అడ్డగించానని, కొనుగోలు కేంద్రాల కాడ ధర్నా చేసుడు కాదు...రైస్ మిల్లుల కాడ ధర్నా చేద్దామని పిలుపునిస్తే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు సప్పుడు చేయలేదని, రైస్ మిల్లర్లతో ములాఖత్ అయింది ఎవరో తెలుసుకోవాలన్నారు. తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ నియోజకవర్గంలో చేయని పనిలేదు...అభివృద్ధి జరుగని , మరో సారి అవకాశం ఇస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు, బీసీ బంధులను అందిస్తానన్నారు.

# ప్రగతి హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### చంద్రముఖి నృత్యంతో అలరించిన అంజన్న శ్రీ




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14మైమరిపింపజేసిన జబర్దస్త్ నటుని నాలుగు కాళ్ల షోఆకట్టుకున్న వెల్ బేబీ షోజానపద నృత్యాలతో దుమ్ములేపిన విద్యార్థినిలు.రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఉదయము పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యా బోధన చేశారు. మధ్యాహ్నం వేళ విద్యార్థులను ఆకట్టుకునే విధంగా హైదరాబాద్ కు చెందిన జబర్దస్త్ నటుడిచే నాలుగు కాళ్ల షో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే జగిత్యాల చెందిన యువ గాయకురాలు పోలవేణి సంధ్య తన గానంతో అందరినీ ఆకట్టుకుంది. పాఠశాలకు చెందిన 13 మంది కవల పిల్లల జంటలు క్యాట్ వాక్ తో అలరించారు. జానపద నృత్యాలను ప్రదర్శిస్తూ విద్యార్థినులు పాఠశాల ప్రాంగణమంతా కేరింతలు కొట్టేలా నృత్యాలు ప్రదర్శించారు. దాదాపు 100కు పైగా వివిధ వేషధారణలతో చిన్నారులు ముస్తాబయి వచ్చి పండగ వాతావరణం సృష్టించారు. పిట్టలదొర హాస్య నాటకం అందరినీ నవ్వింపజేసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్నటువంటి కలలను కళాకారులను బయటకు తీయడానికి ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని, పిల్లలు ఎంత చక్కగానో ముస్తాబై వచ్చారని వారి నృత్యాలు మైమరిపింప చేశాయని పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు అల్లిపూర్ వ్యక్తి మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14 తేదీ 13-11-2023 రోజున సాయంత్రం 04:30 సమయంలో జోగుల బాలయ్య తండ్రి పేరు చిన్న మల్లయ్య, 56సం, రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామ%శీ% అనునతడు శ్రీరాంనగర్ గ్రామంలోని ఐకెపి సెంటర్ నందు గల చెట్టు పైకి ఎక్కి కొమ్మలను తొలగించుచుండగా ప్రమాదవశాత్తు కాళ్లు జారి చెట్టు మీద నుండి కింద పడడంతో తలకు రక్త గాయంతో మరణించగా, మృతుని భార్య జోగుల పుష్పలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది అని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులలో ఎన్హెచ్65 రోడ్డు ప్రమాదం జరిగింది ఈ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాడు అక్కడికక్కడే మృతిచెందారు వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం కృష్ణ సముద్ర గ్రామం తుమ్మల పెన్ పహాడ్ కు చెందిన మృతుడు సల్లగుండ్ల సైదులు (వయసు 33) అతడు 13 11.2023 నాడు హైదరాబాదు నుండి టీ ఎస్ 07ఎఫ్ ఎల్ 6110 నెంబర్ గల బజాజ్ పల్సర్ బైక్ పై గ్రామానికి వెళ్తుండగా మార్గం మధ్యలో చిట్యాల మండలం వెలిమినెడు శివారులలో ఎన్నో 65 పై వచ్చేసరికి సమయం 7.50 నిమిషాలకు రోడ్డుపై టీ ఏస్ 12యు డి 3376 నెంబర్ గల పాల ట్యాంకర్ తన లారీని రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆపి ఉంచడంతో మృతుడు అట్టి లారీని వెనుక నుండి ఢీకొట్టడం వల్ల గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు మృతుడి భార్య నిర్మల ఫిర్యాదు మేరకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఇరుగు రవి తెలిపారు

## మంత్రి కేటీఆర్ ను కలిసిన దూదిమెట్ల శివ యాదవ్



చిట్యాల వార్తా మిర్రర్:తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు, చిట్యాల పట్టణానికి చెందిన ఓయూ జేఏసీ నాయకుడు దూదిమెట్ల శివ యాదవ్ మంగళవారం చిట్యాల పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి స్వాగతం పలికారు. చిట్యాల పట్టణంలో జరిగిన ర్యాలీలోను, మంత్రి రోడ్ షో లోను ఆయన పాల్గొన్నారు.



## దాచారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ కార్యకర్తలుబీ

మోత్కూర్ వార్తా మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లామోత్కూరు మండలం దాచారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోసం దాచారం గ్రామంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ గారిని అదిగ మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారం చేస్తూ గ్రామంలో అన్ని విధులల్లో ర్యాలీ గా నిర్వహించడం జరిగింది .జరిగిన అభివృద్ధి ప్రజలకు చెప్పడం మరియు కేసీఆర్ గారి మ్యానిఫెస్టో లో ఉన్న అన్ని పథకాలు వివరించి చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో అండెం రాజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కడమంచి వస్తాద్ , సంజీవరెడ్డి ,భీమనబోయిన కొమురయ్య ,జినుకల కిష్టయ్య ,పోవాకు యాదయ్య ,దొంతర బోయిన మురళి, మర్రి చంద్రయ్య, ననుబోతు నరేందర్ ,ఆకుల అవిలయ ,సాదుల నర్స య్య ,గంగమల్లు ,కడమంచి శ్రీను ,రమేష్,అశోక్, ముక్కామల మహేష్, శ్రీరాముల నరేష్, సమ్మటి చంద్రయ్య ,ముక్కాముల సైదులు ,రాజు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసాని శ్రీనివాస్

నడిగూడెం, వార్త మిర్రర్, (నవంబర్14)నడిగూడెం బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది. మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసాని శ్రీనివాస్ సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కి ఆకర్షితులై నాకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి,ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మల్లన్నకు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని కాసాని శ్రీనివాస్ అన్నారు.రాబోయే ఎన్నికల్లో కోదాడ గడ్డపై గులాభీ జెండా ఎగరడం ఖాయమని వారు తెలిపారు.పార్టీలో చేరిన వారిలో మండవ నాగమణి, మిర్యాల ఆంజనేయులు, మొక్క గోపయ్య, మోత్కూరి రామాచారి,పప్పుల వెంకట నారాయణ,కలకొండ ఏసు, మండవ వెంకటయ్య, మండవ పిచ్చయ్య, కాసాని ఉపేందర్, మొక్క ఉపేందర్, కాసాని రాంబాబు, యరగాని రవి, కాసాని గురవయ్య,కాసాని రాజలింగయ్య తదితరులు ఉన్నారు.



## బిజెపి నీ వీడి బిఆర్ఎస్ లో చేరిక

చిట్యాల వార్తా మిర్రర్బీచిట్యాల మండలం వే%శీ%బాయి గ్రామం నుండి బిజెపి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు సిద్ధగాని అశోక్ గౌడ్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు ఈరోజు తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో అశోక్ బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వీరితోపాటు బిజెపి సీనియర్ నాయకులు నరసింహ, వెంకన్న, లింగస్వామి మరికొందరు చేరినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్ తెలంగాణ ఉద్యమ నాయకులు జన్నపాల శ్రీను యూత్ నాయకులు పాకాల దినేష్ పాల్గొన్నారు.



## లక్ష్మారెడ్డి గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

శంకర్‌పల్లి: నవంబర్ 14: (వార్త మిర్రర్ న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధి లక్ష్మారెడ్డిగూడ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డిఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య సతీమణి, నవాబుపేట జడ్పిటిసి కాలె జయమ్మ గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ పార్టీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, నాయకులు మధు, జయానంద్, మల్లికార్జున్ పాల్గొన్నారు.



## దండరీ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14దండరీ (గుస్సాడి) ఉత్సవాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండ,ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. రాయికల్ మండల%శీ% జగన్నాథ్ పూర్ లో దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించే దండరీ సంబరాల్లో ముఖ్యఅతిథిగ పాల్గొని ఆదివాసీ దేవతలకు ఆదివాసీల సాంస్కృతి సంప్రదాయలతో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ .ఎమ్మెల్యే కి ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయంతో స్వాగతం పలికారు ఆదివాసీ ప్రజలుఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్,జెడ్పీటీసీ అశ్విని జాదవ్,,మండల పార్టీ, అధ్యక్షులు కోల శ్రీనివాస్,సర్పంచ్ ఆత్రం విజయ బీర్సాబ్,ఎంపీటీసీ పెంధ్రం కవిత, ఏఎంసి వైస్ చైర్మన్ మల్లేష్,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధికార ప్రతినిధి హరీష్ రావు ,మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్ , మాజీ సర్పంచ్ సిడెం భీమ్,ఉప సర్పంచ్..మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ లో చేరుతున్నారు... డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 14.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, బీఆర్ఎస్ లో కి ఇతర పార్టీల నుంచి యువత పెద్ద ఎత్తున చేరుతున్నారని సికింద్రాబాద్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పద్మారావు గౌడ్ తార్నాక విజయపురి కాలనీ, లాలాగూడ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 50 సంవత్సరాలలో ఎవరు చేయలేని అభివృద్ధిని తాను చేశానని గుర్తు చేశారు. రోడ్లు డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టానన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు షారుఖ్ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు జూపల్లి నర్సింగ్ రావు, చర్నపల్లి అజయ్ కుమార్, శాన్వాజ్ తో పాటు సుమారు 200 మంది అభ్యర్థి పద్మ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ వారికి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. చేరిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు రాసూరి సునీత, సామల హేమ, పద్మారావు గౌడ్ తనయులు రామేశ్వర్ గౌడ్, కిషోర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, నాయకులు తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్, సిహెచ్ సునీల్ ముదిరాజ్ ,శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఎన్నికల సమయంలో గ్రామ పరిధి ఉద్యోగులకు ఎన్నికల నియమాలపైన అవగాహన

### పంచాయతీ కార్యదర్శి వి రమేష్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 14 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ప్రవర్తన నియమాలపైన అవగాహన కల్పించిన పంచాయతీ కార్యదర్శి ఉక్కుర్తి రమేష్, ఈ సమావేశంలో గ్రామ ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష, ఉపాధి హామీ ఏఫ్ఏ రవిందర్ రెడ్డి, ఐకేపీ వివోఏ సరిత రెడ్డి, ఆశావర్కర్ రాచమల్ల రజిత శ్రీహరి,అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మల్లయ్య గౌడ్, కోల మచ్చగిరి గౌడ్, వేముల రాములమ్మ, దేవరాజు రాజశేఖర్, బట్టు బిక్షపతి పాల్గొన్నారు.



## గ్రామ నర్సరీ స్థలాల్లో మట్టిని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 14 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసే గ్రామ నర్సరీలలో ఏర్రమట్టీనీ మరియు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 ట్రాక్టర్ల ఏర్రమట్టీని,2 ట్రాక్టర్ల పశువుల పెండను,1ట్రాక్టరు చెరువు మట్టిని నర్సరీలకి తోలించాలని తెలిపారు. ఈ మూడు రకాలను ట్రాక్టరు రోటోవేటర్తో మిక్స్ చేయాలి అని అన్నారు. మిక్స్ చేసిన మట్టిని జాలీతో పట్టి కవర్లలో నింపాలని సూచించారు. త్వరలో కవర్లు పంపించే ప్రయత్నం చేస్తామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలకు కూలీలను పెంచాలని, కూలీలకు అవగాహన కల్పించి ఉపాధి పనికి ఏక్కువగా హాజరైయ్యే విధంగా చూడాలని ఆజ్ఞాపించాడు. వీరితోపాటు పంచాయతీ రాజ్ ఏఈ ,ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, ఈసీ సుంకరి శ్రీనివాస్ గౌడ్, టీఏలు, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఫ్ఏలు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణా రెడ్డి ప్రచారం లో బాగంగా పాల్గొన్న మోత్కూర్ బిజెపి నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 14 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అసెంబ్లీ బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ప్రచారంలో భాగంగా మోత్కూర్ మండలం నుంచి బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, బిమిడి తిరుమల్ రెడ్డి, మోత్కూర్ మండల బిజెపి రూరల్ ఉపాధ్యక్షుడు గూదే మదుసూధన్ యాదవ్, భువనగిరి అసెంబ్లీ బిజెపి నాయకులు మన్నెం మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గొంగిడి సునీతకి ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీతో స్వాగతం పలికిన రాయిపల్లి, సర్వపల్లి, తిమ్మాపురం గ్రామ ప్రజలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 14 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో మంగళవారం రోజు ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రచారంలో భాగంగా రాయిపల్లి, సర్వపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో భారీ ర్యాలీతో స్వాగతం పలికిన గ్రామాల ప్రజలు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికి గడపగడపకు పర్యటించి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తో పాటుగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్,డిఎల్డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యాస ఇంద్రారెడ్డి, ఆత్మకూరు ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,రాష్ట్ర నాయకులు మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు,సూదగాని హరిశంకర్ గౌడ్,బిఆర్ఎస్ మండల నాయకులు పంజాల వెంకటేశం గౌడ్,మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కూరెళ్ళ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్,కొప్పుల హరిదీప్ రెడ్డి,సింగారం ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ,ఆయాగ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఆయాగ్రామాల బిఆర్ఎస్ నాయకులు కొమిరెల్లి నర్సిరెడ్డి,తవిటి వెంకటేశ్వర్లు ముదిరాజ్, గొడ్డటి శ్రీను, తుమ్మల మహేందర్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి(జీపు),తుమ్మల నర్సిరెడ్డి(కోళ్ల ఫారం),కౌకుంట్ల మదుసూధన్ రెడ్డి, ప్రతికంఠం శంతన్ రాజు, రాయిపల్లి సర్పంచ్ సుమతీ, యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు కోస్న అబ్బయ్య యాదవ్, బొంత ఎల్లయ్య, బట్టు సైదులు, తోల్పునూరి మల్లయ్య గౌడ్, తోల్పునూరి నర్సయ్య గౌడ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోటకొండూరు మండలానికి గొంగిడి సునీత చేసిన అభివృద్ధి ఏంటి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 14 : యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలో అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం కొనసాగింది. మండలంలోని తేర్యాల, చామాపూర్, కొండాపురం, కదిరేనిగూడెం,నాంచారిపేటకాటేపల్లి,ముత్తిరెడ్డిగూడెం, చాడ, సికిందర్ నగర్,లో బీర్ల ఐలయ్య పర్యటన కొనసాగింది.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న ఘన స్వాగతం పలికారు.కాగ ప్రచారంలో టీడీపీ,సిపిఐ,నాయకులు పాల్గొన్నారు.పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ ప్రచారం ల్లో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఉద్యోగం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా,పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు,వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్,ఇస్తామని.ఇలా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం, చేయుత,పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని,మండలంలోని కొండాపురం గ్రామాన్ని ఆత్మకూరు(ఎం) మండలంలో కలుపుతామని హామీ ఇచ్చారు.



## ప్రచారం హెూరు కాంగ్రెస్ జోరు ఆలేరు గడ్డ పై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా ప్రచారం "

ఆత్మకూర్(ఎం) వార్త మిర్రర్ నవంబర్ 14 : యాదాద్రి భువనగిరి ఆలేరు నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా పల్లెర్ల గ్రామంలో గడప గడపకు తిరుగుతు హస్తం గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల గురించి ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 మీయొక్క ఖాతాలో జమ చేయబడుతుందని ప్రతి మహిళకి అదేవిధంగా గ్యాస్ 500 రూపాయలకే అందించనున్నదని మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం రైతు భరోసా పేరు మీద రైతులకి 15000 కౌలురైతులకు 12000 రూపాయలు అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు 5 లక్షల రూపాయలు అందజేస్తారని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా, వార్డ్ మెంబర్లు సోలిపురం నర్సింహా రెడ్డి, పెదగాని వెంకన్న గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి, ఉపాధ్యక్షులు సంఘపాక నర్సింహా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన రవికుమార్, సోషల్ మీడియా ఇంచార్జి సంఘపాక సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోడి లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్లు లోడి మల్లేష్ ,మంటిపెల్లి మచ్చగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదసాని వెంకన్న, వస్తుపుల ఎల్లయ్య, చంద్రయ్య, చీమల ఎంకన్న ,వస్తుపుల ఎల్లేష్, శంకర్, సంఘపాక రాజు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రాజు, గుండెబోయిన నవీన్, గోపినాథ్, నవీన్, తిమ్మేటి మల్లేష్, ఎస్.కె జావిద్, మోత్కూర్ నవీన్, మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



## మొర్రిపాల గ్రామంలో ఎమ్మెల్యే ను నిలదీసిన దళితులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 14 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో మంగళవారం రోజు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మొర్రిపాల గ్రామానికి చెరుకున్న సందర్భంగా మొర్రిపాల గ్రామ దళితులు ఎమ్మెల్యేని అడ్డుకుని దళిత బంధు రానివాళ్ళు నిలదీశారు. వారికి సమాధానాలు చెప్పడంలో కృతార్థులైన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## మోటకొండూరు మండలంలో బీర్ల ఐలయ్య కు బ్రాహారథం పట్టిన ప్రజలులి

### 'కాంగ్రెస్ లోకి చేరిన బొమ్మాలరామరం మండలం గోవింద్ తాండ గ్రామ సర్పంచ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 14 : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో మొదటిరోజు బీర్ల ఐలయ్య ప్రచారం కొనసా గుతుంది. మండలంలోని అరేగుడెం, గిరిబోయిన గూడెం, మేడికుంటపల్లి,దిలావార్పూర్, ఇక్కుర్తి, మాటూరు, సందేపల్లి, దురసాగనిపల్లి, అమ్మనబో లుగ్రామాల్లో అలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం కొనసాగింది.ఈ ప్రచారంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ముఖ్యఅతిథిలుగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,మండల అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. బొమ్మాలరామరం మండలం గోవింద్ తాండ గ్రామ సర్పంచ్ హనున్ నాయక్ తో పాటు,బాలు నాయక్,వార్డు మెంబెర్స్ నవీన్, లింగ, మల్లయ్య నాయక్,శ్రీను, రవి, రాజేష్,సీతారాం,లచ్చిరాము, పాండు,మల్లు రమేష్,శంకర్, రాజేష్,పాచ్య కాంగ్రెస్ లోకి చేరారు.బొమ్మాలరామరం మండలం మేడిపల్లి, మర్యాల,రాజపేట మండలం బేగంపేట,జాల,తుర్కపల్లి మండలం దత్తాయపల్లి, ముల్కలపల్లి, ఆలేరు పట్టణం నుండి కళాకారులు మాజీ వార్డు సభ్యుడు తాళ్లపల్లి,మహేష్,పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ లోకి చేరారు.



## మృతి చెందిన కుటుంబానికి సిత్య తండా గ్రామస్తుల సహాయం

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్బీయాదాద్రి భువనగిరి గ్రామ జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని గ్రామ పంచాయతీకి చెందిన సిత్య తండా వాసి వాంకుడుతూ బాలు నాయక్ తండ్రి భాగ్య నాయక్ అకాల మరణం చెందడం జరిగిందని... తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గణేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ యువకులతో కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం 16,000 అందించడం జరిగింది...ఈ కార్యక్రమంలో రాజు నాయక్,లచ్చి రామ్, నాయక్,గోవర్ధన్ నాయక్,బాలు, రవి, బలరాం,జగ్రం, బాలు, సురేష్,లక్కు విజయ్, రాములయ్య తదితరులు పాల్గొన్నారు



## ఆలేరు లో ఈసారి బీర్ల ఐలయ్య గెలుపు ఖాయం

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్ 14:ఈరోజు ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవనం లో టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అధ్వర్యంలో పత్రిక సమావేశం ఈకార్యక్రమంలో మాట్లాడుతూ, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల.ఐలయ్య చేస్తున్న సేవలు మరువలేనివి అందుకు కృతజ్ఞతగా ఈసారి ఐలయ్యని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈసారి ఐలయ్యకి 40,000 వేల బారి మెజారిటీ తో గెలుపు ఖాయం అని చెప్పారు. ఈ యొక్క సమావేశం మహిళ జిల్లా అధ్యక్షురాలు నీలం.పద్మ, ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏంఎ, ఎజాస్, మాజీ సర్పంచ్ ఆకవరం. మోహనరావు, ఎస్ సి సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం. వెంకటస్వామి, మాజీ ఎంపీపీ ఎగ్గిడి. యాదగిరి, ఆలేరు మండల వర్కింగ్ ప్రసిడెంట్ సిరిగిరి. విద్యా సాగర్, మాజీ సర్పంచ్ సందుల. సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందగట్ల.నరేందర్, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు. ఉప్పలయ్యా, చాగంటి.కృష్ణ, శ్రీపాల్ రెడ్డి, తోకల.రాజయ్య, జూకంటి. ఉప్పలయ్య ఆలేరు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జూకంటి. సంపత్,ఆలేరు మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకుంట్ల. లోకేష్, ఏం డి .బాబా, ఆలేరు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల.భాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండలంలో
## ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు
## అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు
## బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14ధర్మాజీపేట్ గ్రామం గాంధీ తండాలో ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎంఎల్ఏ డా. సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు రజిని , కౌన్సిలర్ శ్రీలతలి ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.వారి వెంట వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, సర్పంచ్ మారంపెల్లి స్నేహ హరీష్, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, రైతు సమితి గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు చిరంజీవి,మాజీ ఎంపీటీసీ దేశాయి నాయక్, వార్డుమెంబర్లు గజేందర్ నాయక్, భూక్య సునీత తిరుపతి,బాంద్ర రమేష్, బాణోత్ ప్రకాష్ నాయక్, యూత్ నాయకులు అంగోత్ తిరుపతి నాయక్, పరుశురాం నాయక్,బొడ్డుపెల్లి రాజశేఖర్, సుధాకర్, నాగరాజు ఏ ,నర్సయ్య, రంజిత్,యువకులు, మహిళలు పాల్గొన్నారు...రాయికల్ మండల ఇటిక్యాల గ్రామానికి చెందిన నాయకులు,యువకులు 10 మంది పార్టీ మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో బి అర్ ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరగా కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .అనంతరం రాయికల్ పట్టణం లో సహారా కిరణం జనరల్ స్టోర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోగా ఈరోజు సహారా కిరానాన్ని సందర్శించి యజమానులు అబ్దుల్ ఖలీల్,ముఖీమ్ లను పరామర్శించిన ఎమ్మేల్యే డా సంజయ్ కుమార్ .బీ అర్ ఎస్ లో చేరిన ఇటిక్యాల వార్డు మెంబర్....రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ 10వ వార్డ్ మెంబర్ అంకతి శ్రీనివాస్ గారు బి పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు..వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి రెడ్డి,ఉప సర్పంచ్ చంద్ర శేకర్,నాయకులు కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.





## కథలాపూర్ పోలీస్ స్టేషన్ ను
## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం లో మంగళవారం రోజున ఎస్పీ శ్రీసన్ ప్రీత్ సింగ్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, లాక్ అప్ రూమ్ ను 5 యస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేసారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని,అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీంద్ర రెడ్డి, సి.ఐ ప్రవీణ్ కుమార్ , ఎస్.ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్ 14:ఆలేరు పట్టణము లోని రామకృష్ణ విద్యాలయంలో నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రముఖ విద్యావేత్త, శ్రీ రామకృష్ణ విద్యాలయం వ్యవహర్త శ్రీ బండిరాజుల శంకర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం కొనసాగిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని ఆయన అన్నారు. చెడు అలవాట్లకు లోనుకాకుండా సంస్కారంతో కూడిన విద్యను పొందాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పసి పిల్లలు దేవునితో సమానం అని, వాళ్ళ హృదయాలు స్వచ్ఛమైనవని, కల్లా కపటం తెలియని నిష్కల్మషమైనవని శంకర్ అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ తరిగొప్పుల రమేశ్, ఉపాధ్యాయులు జూకంటి సిద్ధులు, బి. రమేశ్, ఎన్. భీమేశ్, జయమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరి, అన్నపూర్ణ, ప్రసన్నలక్ష్మి, ఎం. భవాని, స్వరూప, సరస్వతి, దీపిక, లలిత, కవిత, శ్వేత, కె.భవాని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుక నేటి బాలలే రేపటి పౌరులు
## దేశ భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, గురువులు కృషి చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 14(వార్త మిర్రర్):దేశ భవిష్యత్తు పిల్లలే అని, నేటి బాలలే రేపటి పౌరులని వారి ఉన్నతికి తల్లిదండ్రులు, గురువులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి సమావేశపు హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకుఅమ్మ ఒడే ప్రధమ బడి అని, తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. నేటి తరం బాగా చదువుకుంటే ఉన్నత ఉద్యోగం సాధించి భవిష్యత్తులో తల ఎత్తుకొని తిరిగే ఉద్యోగం సాధిస్తారని చెప్పారు. చదువుతో సమానత్వం సాధించవచ్చని, ఉన్నత చదువులు చదివి దేశానికి సేవ చేయాలని చెప్పారు. చిన్నారులు ఆటల్లో రాణించాలని, బలమైన ఆహారం తీసుకోవాలని, తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని హితువు పలికారు.నవంబర్ 14 పండిట్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, చాచా నెహ్రూ గారికి చిన్నపిల్లలు అంటే వల్లమాలిన అభిమానమని, ఎంత పని ఒత్తిడిలో ఉన్నా నెహ్రూ చిన్నపిల్లలను చూస్తే చాలా సంతోషించే వారిని, వారితో సంభాషించే వారిని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యత నిర్వహించాలని నేటి పిల్లలే రేపటి సమ సమాజ నిర్మాతలని, వారిని అన్ని విధాలా ప్రోత్సహించి మంచి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రాజు,మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, డిపిఆర్వో శ్రీనివాస్, ఇంటర్మీడియట్ విద్యా అధికారి సులోచన రాణి, డీఈఓ వెంకటాచారి, బాలల హక్కుల సంగం చైర్మన్ పేరు పెట్టాలి, తదితరులు పాల్గొన్నారు.



## సిరికొండ గ్రామంలో ఆది శ్రీనివాస్
## ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు యువకుల చేరిక

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం లోని సిరికొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాదరవేణి రాజు అధ్వర్యం లో వేముల వాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో మ్యాదరవేణి అంజన్నా , మ్యాదరవేణి చిన్న గంగారాం , మ్యాదరవేణి శేఖర్ యాదవ్ , జంబర్తి దుంపేటి , జంబర్తి రాజు ,.కుర్ర చెంద్రశేఖర్ , కుర్ర గంగాధర్ , కండిల్లీ కృష్టనా , లొకిని రమేష్ , శివరాత్రి రమేష్ , చెరుకూరి స్వామి , పాడుతాం గంగాధర్, నీలి రాములు మొదలగు వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు , నాయకులు కార్యకర్తలు మరియూ తదితరులు పాల్గొన్నారు.




## వామపక్ష ప్రజాస్వామిక లౌకిక సామాజిక శక్తులను గెలిపించండి
## సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపు

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్ 14:నవంబర్ నెల 30న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో వామపక్ష ప్రజాస్వామ్యక లౌకిక సామాజిక శక్తులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆలేరులో ఎలగందుల మినీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నాడు సిపిఎం ఆలేరు నియోజకవర్గం సమావేశం సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో మతోన్మాద బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో రాకుండా నిలువరించేందుకు సిపిఐఎం నాయకత్వం కృషి చేయాలని అన్నారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని కేవలం డబ్బులు మధ్యము ప్రజలలో విచ్చలవిడిగా తీసుకెళ్లి గెలవాలని ప్రయత్నిస్తుందని అన్నారు. కాంగ్రెస్ బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలన్నీ ఒకే తాను గుడ్డలు అని అన్నారు. సిపిఎం పోటీ చేస్తున్న చోట్ల అన్ని పార్టీలను ఓడించి సిపిఎం ను గెలిపించాలని అన్నారు. సిపిఎం పోటీ చేయని చోట వామపక్ష ప్రజాతంత్ర శక్తులు సామాజిక శక్తులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, నాయకులు బబ్బూరి పోశెట్టి, ఎం ఏ ఇక్బాల్, దుపటి వెంకటేష్, బొలగాని జయరాములు, మదే పురం రాజు, రేకల శ్రీశైలం, వేముల బిక్షం, పోతరాజు, జహంగీర్, బబ్బురి శ్రీనివాస్, పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్ష

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 14:ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో గాజులపేటలో లయన్స్ క్లబ్ ఆఫ్ మెట్ పల్లి వారి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నవంబర్ లో చేసే ఉచిత షుగర్ టెస్ట్ సందర్భంగా జ్యోతిరావు ఫూలే విగ్రహం దగ్గర సుమారు వందకు పైన పరీక్షలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, ట్రెజరర్ ఇల్లెందుల శ్రీధర్, సభ్యులు కోటగిరి తిరుమలా చారి,కోట విజయ్ కుమార్, గట్ల మారుతి, బండి సుధాకర్, గోరుమంతుల సురేందర్,విజయ్, బత్తుల లక్ష్మణ్ అమ్ముల ప్రవీణ్, దాసరి బాబు ఉచిత షుగర్ పరీక్షల కోసం అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న
## మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డులో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు చేతి గుర్తుపై ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేసినమున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న , రాధారపు వెంకన్న, పోషబోయిన నరసింహ, రావుల దామోదర్, జిట్ట రమేష్, రావుల మల్లారెడ్డి, రావుల రాంరెడ్డి , రావుల భాస్కర్ రెడ్డి, బొంబాయి మల్లారెడ్డి, ఎస్కే షరీఫ్, కర్రె మల్లయ్య, వడ్డగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన చిమిర్యాల గ్రామస్తులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీసంస్థాన్ నారాయణపురం మండలం మాదిగ జేఏసీ సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షులు దౌల గణేష్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చీమిర్యాల గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి,కేసాని రాజు,మొగుదాల నరేష్, సుర్వి నర్సింహ, సుర్వి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు



## ఇమ్మడి ఆఆర్ బి ఓ ప్లాట్ ను
## సందర్శించిన ఫాతిమా స్కూల్ విద్యార్థులు

అడ్డగూడూర్ నవంబర్ 14 (వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూరు మండలంలో కంచన పెల్లి గ్రామంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా ఇమ్మడి ఆర్ బి ఓ ప్లాంట్ ను తిరుమలగిరి ఫాతిమా స్కూల్ విద్యార్థులు సందర్శించడానికి వచ్చారు .విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఇమ్మడి ఆర్ బి ఓ ప్లాంట్ మొత్తం సందర్శించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఇమ్మడి ఆర్ బి ఓ ప్లాంట్ ఎంప్లాయిస్ విద్యార్థులు టీచర్స్ పాల్గొనడం జరిగింది.




## ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట
## సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా దేవుడు కుమార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 14..... ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడుగా మెట్టుగూడ డివిజన్ దూద్ బావి కి చెందిన బీజేపీ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు దేవుడు కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నగరంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి పస్తం దేవుడు కుమార్ కు నియామకపు పత్రాన్ని అందజేసి అభినందించారు. ఎస్సీ 57 ఉపకులాల ప్రజల హక్కుల సాధన కోసం, సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని దేవుడు కుమార్ పేర్కొన్నారు. ఎంతో మంది బేడబడగ సంఘాల ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వారిని ఏకం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కుమార్ చెప్పారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను బుడగ సంఘాలకు వచ్చే విధంగా తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.



## చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం: డా. ప్రసూన సంతోష్

శంకర్‌పల్లి: నవంబర్ 14: ( వార్త మిర్రర్ న్యూస్): ప్రధాని మోడీతోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం కూతురు డా. ప్రసూన సంతోష్ పేర్కొన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డులో మంగళవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కె ఎస్ రత్నం కు ఓటు వేసి గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గం మరింతగా అభివృ ద్ధి చేస్తాడని హామీ ఇచ్చారు. తన తండ్రి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ప్ర స్తుతం కనిపిస్తున్నదని, ఎమ్మెల్యే యాదయ్య చేసింది శూన్యమని ఆరోపించారు. రాష్ట్రం లోని ఆయా గ్రామాలలో జరుగుతున్న అభి వృద్ధి కోసం ఖర్చు చేసే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులేనని, సిమెంట్ రోడ్లు, గ్రా మపంచాయతీ భవనాల నిర్మాణం నిధులు, స్మశాన వాటికల నిర్మాణం, రైతు వేదికలు నిర్మాణం తదితర వాటిలో అన్నింటా కేంద్రం వాటా ఉందనే విషయాన్ని బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తెరగాలని అన్నారు. మద్యం ద్వారానే రాష్ట్రానికి 40 వేల కోట్ల ఆదాయం సమకూరుతుండగా కేవలం ప్రభుత్వం పేదలకు అందజేసే పథకాలన్నింటికి 25 వేల కోట్ల వరకు మాత్రమే ఖర్చు చేస్తుందని గుర్తు చేశారు. మద్య నిషేధం చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా తయారు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కిందని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని మరో ఐదేళ్లపాటు పొడిగించిన ఘనత బీజేపీకి దక్కిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే ఏర్పడ్డ తెలంగాణ నేడు ఎవరు పాల యిందని ప్రశ్నించారు. ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ దొరల పాలయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వమే ఐదు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తుండగా ఇక రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కిలోలు ఇస్తుందో.. ప్రజలు తెలుసుకోవాలని డా. ప్రసూన సంతోష్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి ఉన్నారు.



## బిజెపిలోకి టేకుల రామ్ రెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 14 సోమవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం శేరిగూడలో మాజీ బీజేపీ కౌన్సిలర్ ప్రస్థుత బీఆర్ ఎస్ కోఆప్షన్ సభ్యులు అయినటువంటి టేకుల రాంరెడ్డి తిరిగి తన సొంత గూటికి బీజేపీపార్టీ లో చేరడం జరిగింది. నోముల దయానంద్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టేకుల రాంరెడ్డి చేరికతో పార్టీ పటిష్టంగా మారనుందని దయానంద్ గౌడ్ తెలిపారు. బీఆరెస్ పార్టీకి కార్యకర్తలు, నాయకులే షాకుల మీద షాకులు ఇస్తున్నారని అన్నారు. అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ కరువైందని, బీసీలను ముంచిందని, ఆ పార్టీ అధినాయకుడు చేసిన డిక్లరేషన్లకె దిక్కులేదని, ఇక బీఆరెస్ ఏజెంట్ రేవంత్ రెడ్డి చెప్తున్న మాటల్ని ఎలా జనం నమ్ముతారని అన్నారు. బీఆరెస్ పార్టీ ఓవర్ లోడైన పడవ అని, ఎప్పుడైనా మునిగిపోవచ్చని అన్నారు. ఇబ్రహీంపట్నంలో బిజెపి గెలుస్తుందని, ఇక్కడి ప్రజల మనోభీష్టం మేరకే తాను బీజేపీ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజాప నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## యూనివర్సిటీల సమస్యలపై ఆయా రాజకీయ పార్టీలు డిక్లరేషన్ చెయాలి

### తెలంగాణ యూనివర్సిటీల జేపీసీ నాయకులు సీమర్ల విజెదర్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 14... యూనివర్సిటీల సమస్యలపై డిక్లరేషన్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీల జేఏసీ నాయకులు సీమర్ల విజె%శీ%దర్ రెడ్డి,ఎ. అశోక్, రామలింగయ్య డిమాండ్ చేశారు. యూనివర్సిటీల తరపు నుంచి యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉద్యో గులు, విద్యార్థులకు ఉన్నతన విద్య అందించడానికి అన్ని రాజకీయ పార్టీలను తమ సమస్యలను వారి వారి రాజకీయ మానిఫెస్టోలో చేర్యాలని అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం మాట్లాడుతూ యూనివర్సిటీలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ఉచిత వసతి కల్పించాలని,సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని,యూనివర్సిటీలో రెగ్యులర్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పని చేస్తున్న కాంట్రాక్టు ప్రొఫెసర్లను మరియు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు.అదే విదంగా యూనివర్సిటీలలో పని చేస్తున్న పర్మినెంట్ ప్రొఫెసర్లకు, ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీములను అమలు చేయాలన్నారు.యూనివర్సిటీలలో పనిచేస్తున్న రెగ్యులర్ కాంట్రాక్టు ప్రొఫెసర్లకు, ఉద్యోగులకు హెల్త్ కార్డులను ఇవ్వాలని,యూనివర్సిటీలలో పని చేస్తున్న పర్మనెంట్ ప్రొఫెసర్లకి 7వ సవరణ పే స్కేల్ బకాయిలను చెల్లించాలన్నారు.యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్స్ పెంచాలనితెలంగాణ యూనివర్సిటీల జె.ఎ.సి నాయకులు సీమర్ల విజేందర్ రెడ్డి,ఎ.అశోక్‌రామలింగయ్య పేర్కొన్నారు.



## బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పల్సం రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గూడూరు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్సం రాజు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భువనగిరి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు మామిళ్ళ కిరణ్ మండల నాయకులు కొమురెల్లి ప్రదీప్ రెడ్డి నియోజవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్యం ప్రకాష్ రెడ్డి మాజీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త పోలేపాక బిక్షపతి పట్టణ యూత్ అధ్యక్షులు మోతే సాంబ బట్టు సాయి పాల్గొన్నారు.




## రాయికల్ పట్టణంలో ఘోర అగ్ని ప్రమాదం

### కాలి బూడిదైన నిత్యవసర వస్తువుల కిరాణ దుకాణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14రాయికల్ పట్టణంలోని స్థానిక అంగడి బజార్ సమీపంలో మసీద్ దుకాణ సముదాయంలో గల సహారా కిరణం షాపు మరియు జనరల్ స్టోర్ అర్ధరాత్రి దాదాపు రెండు గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురైదహనం కావడంతో పెట్రోలింగ్ లో ఉన్న పోలీసులు గ్రహించి ఫైర్ స్టేషన్ మరియు షాప్ యజమాని అబ్దుల్ ఖలీల్ కు సమాచారం ఇవ్వగా ఆయన స్థానికుల సహాయంతో మంటలు ఆర్పారు జగిత్యాల నుండి ఫైర్ స్టేషన్ గంట ఆలస్యంగా రావడంతో అప్పటికే షాపు పూర్తిగా దహనం అయ్యింది. అప్పటికే స్థానికులు మంటలను ఆర్పి వేశారుదాదాపు 10 లక్షల నష్టం జరిగిందని, అనేక చోట్ల అప్పులు చేసి ఇటీవల ఈ షాప్ పెట్టామని, దహనం కావడంతో భారీగా నష్ట పోయానని షాప్ యజమాని అబ్దుల్ ఖలీల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి అగ్ని ప్రమాద షాప్ ను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి తగు విచారణ చేయవలసిందిగా చరవాణి ద్వారా సూచించారు. పట్టణంలో ఉన్న పలువురు నాయకులు బాదితున్ని ఓదార్చారు అండగా ఉంటామని తెలిపారు వారిలో పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్,మహమ్మద్ షాకిర్,బాపురపు నర్సయ్య, మున్ను, బిఆర్ఎస్ నాయకులుబాబా, హుస్సేన్, సోహెల్, రాజేందర్ తదితరులున్నారు.





## సొంత ఊర్లో ఓటర్లను పలకరించిన కుంభం

### అనిల్ కుమార్ రెడ్డికే మా ఓటు అంటున్న పట్టణ వాసులు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత గ్రామమైన వలిగొండ పట్టణంలో ఈరోజు వార్డులలోని ఓటర్లను పలకరించారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు,సొంత ఊరి మీద ప్రేమ ఉన్నవాడిని అని, స్థానిక సమస్యల మీద అవగాహన ఉందని ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కెవిఆర్ గడపగడపకు బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 14చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనీ విరాట్ నగర్ కాలనిలో మంగళవారం దేవరకొండ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా కెవిఆర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి, జరగబోయే అభివృద్ధి గురించి బిఆర్ఎస్ రూపొందించిన మేనిఫెస్టోను సవివరంగా తెలియజేశారు. గ్రామాల్లోని ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి, స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ వెంట గొల్లపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ డా.వినీత్

### కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 14(వార్త మిర్రర్):లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ నందు జిల్లా ఎస్పీ డా.వినీత్. పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మద్యం,నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## హయత్ నగర్ ఇంటింటి ప్రచారంలో కమల సుధీర్ రెడ్డికి విశేష స్పందన

### సీతారామపురం కాలనీలో కమల సుధీర్ రెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిహయత్ నగర్ సీతారామపురం కాలనీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి కమల సుధీర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు సీతారామపురంకాలనీలో ని మహిళలు పెద్దపెట్టిన వచ్చి కమల సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు గతంలో కూడా కాలనీ సమస్యలు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పరిష్కరించారని కాలనీలో మరికొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు ఈ దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు కాలనీ మహిళలు కార్యక్రమంలో కాలనీ మహిళలు బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు



## కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్ర గ్రామీగా నిలుపుత

### జోరుగా ఆమనగల్లు మున్సిపాలిటీ

### మంగళపల్లిలో 13వ వార్డులో ఇంటింటా ప్రచారం

### ఆమనగల్లు మున్సిపాలిటీ నీ అభివృద్ధిలో అగ్ర గ్రామీగా నిలుపుతా

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 14కల్వకుర్తి కల్వకుర్తి నియోజకవర్గంనీ అభివృద్ధిలో అగ్ర గ్రామీగా నిలుపుతా టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆమనగల్ మండలం పరిధిలోని మంగళపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు శ్రీనివాస కాలనీ బుడగ జంగాల కాలనీ బిఆర్ఎస్ యువనాయకుడు గుజ్జరి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇన్చార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డితో కలిసి బి.ఆర్.ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు ఉండేవాని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన దళితులను ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోదపడ్డ గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల నాయకులకు నిద్ర కూడా పట్టడం లేదన్నారు రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలో నాయకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ 100కు పైగా సీట్లు గెలవడం ఖాయమన్నారు. గత ప్రభుత్వాల పాలనలో జరిగిన అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని కెరీజ్ వేసుకొని కొన్ని ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈనెల 19న ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభ కల్వకుర్తిలో లక్ష మందితో నిర్వహిస్తున్నట్లు సభకు సీఎం కేసీఆర్ రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి. మున్సిపల్ బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు పొనుగంటి అర్జున్ రావు. నేనావత్ పత్యా నాయక్. టిఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు సయ్యద్ ఖలీల్. సీనియర్ నాయకులు కోట శ్రీనివాస్. రైతు సమన్వయ అధ్యక్షుడు నిట్ట నారాయణ. ఎంపీటీసీ దోనాదుల కుమార్. ఎంగలి రఘు. ఉప్పుల రాములు. జాంగిర్. జంతుక అల్లాజీ. వస్పుల సాయిలు. ఏనుమల్ల రమేష్. తోట కృష్ణ యాదవ్. బి ఆర్ ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు కొమ్ము ప్రసాద్. దేరంగుల వెంకటేష్. జంతుక కిరణ్. సైదులు గౌడ్. నాగిళ్ల జగన్. బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు గుజ్జరి గోపి. బొల్లు గణేష్. ఎడవల్లి రమేష్. రేవెల్ల యాదగిరి. కడమ%శీ%చి రాము. అక్బర్ . అప్సర్. వరికుప్పల గణేష్. హైమద్ భాషా. ఎండి పాషా. శ్రీకాంత్. రేపాని శివ. శేఖర్. లండన్ మహేష్. మహేష్. పాల్గొన్నారు



## అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిపించాలి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 14యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రోజున సాయంత్రం మండలంలోని దాసిరెడ్డిగూడెం రెడ్లరేపాక కంచనపల్లి, పహిల్వాన్పూర్ గ్రామాలలో తన విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు అనిల్ కుమార్ రెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ కోలాటం ఆటలతో అందరినీ అలరించారు. ప్రచారంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మేలుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రైతుల అభ్యున్నతి కోసం తమ పార్టీ ఎప్పుడు ఉండగా ఉంటుందని ఆయన అన్నారు. మీ అమూల్యమైన ఓటుతో బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు,వలిగొండ ప్రాంత వాసిని ఈ సమస్యలు తెలిసిన మీ నాయకుడిని కావున ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే మీ సమస్యలపై అసెంబ్లీలో ప్రతిక్షణం పోరాడుతానని తెలియజేశారు. పక్క నియోజకవర్గం శేఖర్ రెడ్డికి మన ప్రాంత సమస్యలు పట్టవని మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన వారిని కోరారు.ఈ ఆరు గ్యారెంటీ పథకాలతో కచ్చితంగా నిరుపేదల జీవితాలు బాగుపడతాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం

### ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి శ్యామల రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 14 వార్త మిర్రర్ :తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని, బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారో, 3 గంటల కరెంటు ఇస్తామంటున్నా కాంగ్రెస్‌కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించి, నిర్ణయం తీసుకోవాలనీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రమావత్ శ్యామల రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, అందరితో మమేకమౌతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి సురక్షితమై తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని గుర్తు చేశారు. గతంలో రైతులు కరెంటు, ఎరువులు, విత్తనాల కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని గుర్తుచేశారు.ప్రస్తుతం రైతులకు ఆ పరిస్థితి లేదన్నారు రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబీమా, రైతుబంధు, ఉచిత కరెంటును ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు. ఆశీర్వదించండి అండగా ఉంటాం అన్నారు.మరోసారి గెలిపిస్తే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 అందించనున్నట్లు తెలిపారు. రూ.400కు గ్యాస్ సిలిండర్‌ను అందిస్తారన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. రవీంద్ర కుమార్ ని ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ రవీంద్ర కుమార్ కృషి చేస్తారన్నారు. రవీంద్ర కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నయ్య,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,సరికొండ జనార్ధన్ రాజు,ముత్యాలు,మహిళ అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి,యువజన విభాగం అధ్యక్షుడు పొట్ట మధు,ఖాజా,పల్లెపు అశోక్,శ్రీను,తిరపతయ్య,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ లో బీఆర్ఎస్ కు భారీ షాక్

### సొంత గూటికి చేరిన అచ్చమ్మకుంటతండా సర్పంచ్ బుజ్జి కుమార్ నాయక్

దేవరకొండ నవంబర్ 14 వార్త మిర్రర్ :ఇటీవల కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కిషన్ నాయక్ ప్రదాన అనుచరుడు అయిన దేవరకొండ మండలం అచ్చమ్మకుంటతండా సర్పంచ్ నేనవత్ బుజ్జి కుమార్ నాయక్ మంగళవారం నాడు దేవరకొండ నియోజకవర్గ సీపీఐ. టీజేఎస్ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్ సమక్షంలో సొంత గూటికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి. ఎంపీపీ జానీ యాదవ్.మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ. పీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి. మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య గౌడ్.సిరందాసు కృష్ణయ్య. మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్.పాపనాయక్ .పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యునుస్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్.కొర్రతండా సర్పంచ్ నార్య నాయక్.కట్టకొమ్ముతాండ సర్పంచ్ శివయ్య. వెంకట్ రెడ్డి. తదితరులు ఉన్నారు..



## తండాలో ప్రజల బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలి

### డాక్టర్ వెంకటేష్ చౌహన్

డిండి (గుండ్లపల్లి) నవంబర్ 14 వార్త మిర్రర్ :ఎన్నికల ప్రచారంలో భాగంగా బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూడవత్ వెంకటేష్ చౌహన్ డిండి మండలంలో గౌరారం, ఖానాపూర్ గోనబోయినపల్లి, ప్రతాప్ నగర్ మరియు తండాలో ప్రచారం నిర్వహించి బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆయా గ్రామాల మరియు తండాలో ప్రజలను ఉద్దేశించి బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే తండాలలో వలసలు ఆపి, దేవరకొండలో పరిశ్రమ స్థాపించి ఉపాధి కల్పిస్తానని, గిరిజనులపై దాడులు జరగకుండా పరిష్కరిస్తానని, బహుజనుల కోసం మహిళల కోసం నిరుద్యోగుల కోసం ఉద్యమించే పార్టీ బహుజన సమాజ్ పార్టీ కాబట్టి ఏనుగు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.లఈ కార్యక్రమంలో నియోజకవర్గం బాంసెప్ అధ్యక్షులు ఏకుల రాజారావు, నియోజకవర్గం అధ్యక్షులు వారాల ఆంజనేయులు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర యాదయ్య, ఉపాధ్యక్షులు దున్న బాలకృష్ణ, నియోజకవర్గ మహిళా కన్వీనర్లు సహని లలిత, చేరికల కమిటీ చైర్మన్ కొండ్రపల్లి రమేష్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, మల్లేపల్లి మండల అధ్యక్షులు కూర శ్రీకాంత్,దేవరకొండ మండల అధ్యక్షులు గొట్టే శ్రీరాములు, బీ.వీ.ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ భరత్ కో-కన్వీనర్ పోలే బాలకృష్ణ, దేవరకొండ కన్వీనర్ కుక్కముడి మురళి, నేరేడుకొమ్ము కన్వీనర్ రావులపల్లి మధు, పులి కంటి ప్రశాంత్, డిండి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ జుట్టు సతీష్, సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం చరణ్ తేజ్, ప్రజా గాయకుడు జగన్ సీనియర్ నాయకులు కామేపల్లి సైదులు, కామేపల్లి శంకర్ మహరాజ్, కూర శ్రీకాంత్, మురళి, నితిన్, అజయ్ రెడ్డి, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## భివృద్ధికి మలుపు బి ఆర్ ఎస్ గెలుపు

### బిజెపి కాంగ్రెస్ పార్టీ నుండి యాదవం సంఘం బిఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికలు

### కెసిఆర్ అంటేనే అభివృద్ధి

### ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 14అభివృద్ధికి మలుపు బిఆర్ఎస్ గెలుపు అని బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రభుత్వం ప్రకటించిన మ్యానిఫెస్టోను ఆకర్షితులై స్వచ్ఛందంగా బి.ఆర్.ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఆమనగల్ పట్టణంలో మంగళవారం మాడుగుల మండలం గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ బిజెపి నాయకులు దాదాపు 70 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇన్చార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ. పార్టీలో చేరిన ప్రతి నాయకునికి కార్యకర్తకు అండగా ఉంటానని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రంలో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి ఓ విధానం అమలు చేస్తున్న ఈ పార్టీలకు పుట్టగతులు లేకుండా చేయాలని ఆయన సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఈ నెల 30 తారీఖు కారు గుర్తుకు ఓటు వేసి మీ బిడ్డనైనా నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. అమంగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనవత్ పత్య నాయక్. ఆమనగల్ మున్సిపాలిటీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్. జహంగీర్. ఎడవల్లి రమేష్. ఎనుముల రమేష్. కొమ్ము ప్రసాద్. గుజ్జరి గోపి. జంతుక కిరణ్. రంజిత్ కుమార్. బొల్లు గణేష్. హైమద్ పాషా. రేవెల్ల యాదగిరి. రేపని శివ. వినయ్ కుమార్. ప్రవీణ్ కుమార్. మహేష్. లండన్ యాదగిరి. రాములు. మత్తయ్య. పాల్గొన్నారు

## డిండి మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్ బ్రహ్మరథం పట్టిన ప్రజలు

### డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయడంలో విఫలమైన బీఆర్ఎస్

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్





డిండి (గుండ్లపల్లి)నవంబర్ 14 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం కష్టాలు తీరుతాయనుకున్నారు,కానీ రోజులు గడుస్తున్నాయి హామీలు నెరవేరడంలేదు,ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఎనిమిది ఏళ్లు పూర్తయినా డిండిపోతల పథకం పనులూ పూర్తికాలేదు, నిర్వాసితుల ఆశలు నెరవేరలేదు అని దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ అన్నారు..దేవరకొండ నియోజకవర్గం డిండి మండలంలో ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిపిఐ బలపరిచిన నేనావత్ బాలునాయక్ గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా గడపగడపకు బాలు నాయక్ తండాలలో గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రచారంలో భాగంగా పలు గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా పడమటి తండా, ప్రతాప్ నగర్ ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ఆయివు పట్టు లాంటి ప్రాజెక్టు డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అని ఆయన మండిపడ్డారు.డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి దాదాపుగా ఏడు,ఎనిమిది ఏళ్లు పూర్తవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత 2015 సంవత్సరం జూన్ 12వ తేదీన ప్రాజెక్టు పనులకు శంకుస్థాన చేశారు. మర్రిగూడ మండలం శివన్నగూడెంలో ఈ ప్రాజెక్టు పనులకు అంకురార్పణ చేశారు. శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక హామీలు గుప్పించారు. ప్రాజెక్టును రెండున్నరేళ్లలోనే పూర్తిచేసి ఉమ్మడి జిల్లాలోని కరువు ప్రాంతాలకు సాగు, తాగు నీరు ఇస్తామని ప్రకటించారు. ఫ్లోరిన్ పీడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు సాగు, తాగు నీరు కల్పించే ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. రూ.6,200 కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉంది. అయితే శంకుస్థాపన చేసి ఏడేళ్లు పూర్తవుతు న్నా ఈ ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పరిస్థితి తయారైంది. ఈ ప్రాజెక్టు పూర్తయి తే వెనుకబడిన ప్రాంతాలైన నల్లగొండ, దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్, నల్లగొండ నియోజకవర్గాలతోపాటు ఉమ్మడి దేవరకొండ నియోజకవర్గంలోని గుండ్లపల్లి పరిధిలో 24,300 ఎకరాలకు, చందంపేట మండలంలో 14వేల ఎకరాలు, దేవరకొండ మండలంలో 49,120 ఎకరాలు, పీఏపల్లి మండలం లో 12,020 ఎకరాలు, చింతపల్లి మండలంలో 29,985 ఎకరాలకు సాగు నీరందించాల్సి ఉంటుంది.. కానీ ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేయని ఈ అసమర్థ ఎమ్మెల్యేకు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. డిండి మండలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఎక్కడ లేదు అని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టబోతుందని అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరుస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీ మండలంలో పలు తండాలు ఇప్పటికీ పూర్తిస్థాయి అభివృద్ధిని నోచుకోలేదని ఆయా గ్రామాల అధికార పార్టీ సర్పంచులు గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నాయకులపై దురుసు ప్రవర్తనకు సమాధానం చెప్పే రోజు రాబోతుందని ఆయన అన్నారు. గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ పాలనను వ్యతిరేకిస్తూ ఈ అధికార బీఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాలని ప్రజలు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన ప్రతి తండాలలో ముక్తకంఠంతో ఏకమయ్యారని దేవరకొండ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ గెలుపొందే దాఖలాలు ఎక్కడా లేవని ఆయన అన్నారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అభయాస్తంగా ఉంటుందని ప్రతి పేదోడికి ఇందిరమ్మ పథకాలు చేరతాయని ఆయన అన్నారు.మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు,డిండి మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, ప్రతాప్ నగర్ గ్రామ సర్పంచ్ జరుపుల లక్ష్మి తిరుపతి నాయక్ ,దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపీపీ జాను యాదవ్, దేవరకొండ రైతుబంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్య దేవేందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రమణ రెడ్డి, చెర్కుపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డివీఎస్ఎస్ చైర్మన్ మునవత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎల్డిఎం నియోజకవర్గ కన్వీనర్ గా ముజాహిద్

మందమర్రి, నవంబర్ 14,వార్త మిర్రర్:-కాంగ్రెస్ పార్టీ లీడర్ డెవలప్మెంట్ మిషన్(ఎల్డిఎం) నియోజకవర్గ కన్వీనర్ గా పట్టణానికి చెందిన ఎండి ముజాహిద్ నియమితులయ్యారు.ఈమేరకు ముజాహిద్ ను నియమిస్తూ ఎల్డిఎం జాతీయ కోఆర్డినేటర్, రాష్ట్ర ఇంచార్జ్ అర్షద్ షేక్ ఉత్తర్వులు జారీ చేయగా, మంగళవారం చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ముజాహిద్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి,కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ అభ్యర్థి, మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామికి, రాష్ట్ర నాయకులు, ఎల్డిఎం రాష్ట్ర నాయకులు కొప్పుల రాజం, స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పట్టణంలో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

మందమర్రి, నవంబర్ 14,వార్త మిర్రర్:-పట్టణంలోని అన్ని వార్డులలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 4వ వార్డ్ ప్రాణహిత కాలనీ,పాతబస్టాండ్ రామన్ కాలనీ, 20వ వార్డు తోపాటు 14వ వార్డులో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,ప్రజల కోసం పనిచేసేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ మరో మారు అధికారంలోకి వస్తే 400 రూపాయలకు గ్యాస్, ప్రతి పేద మహిళలకు 3వేల రూపాయలు, ప్రతి ఇంటికి ఐదు లక్షల భీమా అమలు చేస్తుందని వివరించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని, వారివి ఆచరణ సాధ్యం కానీ హామీలు అని ఆరోపించారు.చెన్నూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్,టిబిజికెఎస్ కేంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు మేడిపల్లి సంపత్, బత్తుల శ్రీనివాస్, బడికెల సంపత్, తోట సురేందర్, పోషం, బోరిగం వెంకటేష్,సత్యం, రాజేష్,కొంగల శ్రీనివాస్ రెడ్డి,ఎం శ్రీనివాస్,వేణు,సది,రాజయ్య,పెంచాల నరసయ్య,కనకయ్య,చంద్రయ్య, బొలిశెట్టి స్వరూప, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తాం...బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 14... సికింద్రాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. అభ్యర్థి మేకల సారంగపాణి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రచారం లో భాగంగా ఆయన మెట్టుగూడ డివిజన్ అమర్ టాకీస్, చిలకలగూడ, చింత భావి, దూద్ బాయ్, మైలార్ గడ్డ వివిధ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు.



## ప్రచారం లో దూసుకొపోతున్న బిఆర్ఎస్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 14కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలో గల పాటకోట తాండ గ్రామపంచాయతీలో మరియు వెంకట్రావు పేట గ్రామంలో ఇంటి ఇంటి ప్రచార ర్యాలీ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు దేయంగా తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మిషిన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లొ మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అన్ని ఖాయమని సంక్షేమ పథకాలు రావాలంటే కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలి రావాలి అన్ని అన్నారు కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నని బారి మెజారిటీ తో గెలువబోతున్నారని అందరం కలిసి కట్టుగా పనిచేయాలని ఉప్పల వెంకటేష్ తేలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ ప్రెసిడెంట్ శంకర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ మాజీ జెడ్పిటిసి నరసింహ సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ గ్రామ సర్పంచ్ హైమాతి రమేష్ ఎంపిటిసి సరిత గణేష్ పాతకోట తాండ సర్పంచ్ అలివేలు జిర్య నాయక్,ఉప సర్పంచ్ పద్మ గరుసింగ్, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు గోపీ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల ఎంపిటిసిలు సింగిల్ విండో డైరెక్టర్లు ,వివిధ గ్రామాల వార్డ్ మెంబర్ సభ్యులు నాయకులు యువకులు గ్రామ పెద్దలు మహిళా తల్లులు తండా యుత్ సభ్యులు పాల్గొన్నారు



## సొంతగూటికి చేరిన పోలేపల్లి ఎంపీటీసీ మంజుల-మోతిలాల్ నాయక్

### జాలే నరసింహా రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక

చందంపేట నవంబర్ 14 వార్త మిర్రర్ :చందంపేట మండలం పోలేపల్లి ఎంపీటీసీ రామావత్ మంజుల-మోతిలాల్ నాయక్ ని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బీఆర్ ఎస్ నాయకులు నేనావత్ కిషన్ నాయక్ మాయ మాటలు చెప్పి ప్రలోభాలు పెట్టి బిఆర్ఎస్ పార్టీ శాలువా కప్పడం జరిగింది. దీనిని పోలేపల్లి ఎంపీటీసీ రామావత్ మంజుల మోతిలాల్ నాయక్ తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, కిషన్ నాయక్ ఇంత దిగజారుడు రాజకీయాలు చేస్తారని నేను ఊహించలేదు అని అన్నారు. అలాగే దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపును ఎవరు ఆపలేరని ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా దేవరకొండలో బాలునాయక్ గెలుపు ఖాయం, దేవరకొండ ఖిల్లా పై ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా నే అని వారు దిమా వ్యక్తం చేశారు. తదనంతరం చందంపేట మండల రథసారథి, టీపీసీసీ మెంబర్, పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ధర్మ నాయక్, చంద్రు నాయక్, వినోద్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం ఆమనగల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 14కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని అమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించాలని 13వ వార్డు లో గడప, గడపకి తిరుగుతూ ఓటర్ల దేవుళ్ళని ఆప్యాయంగా పలుకరిస్తూ, కెసిఆర్ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్దిని ఓటర్లకి వివరిస్తూ, మ్యానిపేస్ట్ ను గురించి వివరిస్తూ ప్రచారం చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పట్నం'లో దద్దరిల్లిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ

### ఇబ్రహీంపట్నం ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్

### రూ 2934 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

### మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

### సభకు తండోపతండాలుగా తరలి వచ్చిన జనం

### ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించిన ముఖ్యమంత్రి కేసీఆర్





వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 14 ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంగళవారం ఖానాపూర్ సమీపంలో ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ భారీగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనడం జరిగింది.మంగళవారం జరిగిన ఈ ప్రజాఆశీర్వాద బహిరంగ సభకు ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సీఎం కేసీఆర్ వచ్చేవరకు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తమదైన శైలిలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం టిఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో తదితరులు అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ మన దేశంలో స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజాస్వామ్య ప్రక్రియరాలేదు. ఆ పరిణితి వస్తే ఆదేశాలు బ్రహ్మాండంగా ముందుకు దూసుకుపోతున్నాయన్నారు.ప్రజాస్వామ్య ప్రక్రియ మన దగ్గరకి రావాలని చెప్పి మీ అందరిని ప్రార్థిస్తున్నాను అన్నారు. దేశంలో ఎన్నికలు వచ్చినాయి అంటే పెద్ద హడావిడి, అబద్ధాలు ఆడడం, వాగ్దానాల తర్వాత వాటిని నెరవేర్చక ప్రజలు అశాంతి గురి కావడం ఇవన్నీ జరుగుతున్నాయి.ఎన్నికలు చాలాసార్లు వచ్చాయి. మీరు ఎన్నికల్లో ఎన్నోసార్లు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నుండి బిఆర్ఎస్ తరఫున మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఉన్నారు. ముఖ్యంగా అభ్యర్థుల వెనకాల పార్టీలు ఉంటాయి ఆపార్టీల చరిత్ర ఓటర్లు గమనించాలి. ఏ పార్టీ చేతుల్లో రాష్ట్రం ఉంటే సంక్షేమం బాగుంటుంది ఎవరి చేతుల్లో పెడితే మంచి జరుగుతుందనేది మీరు గ్రామాలలో దయచేసి ఈ విషయాన్ని చర్చ పెట్టాలని మీ అందరిని కోరుతున్నారు.ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉండేది ఒకటే ఆయుధం అదే మీ ఓటు.ఎన్నికల అయిపోతే ఎవరో ఒకరు గెలిస్తారు అక్కడితో ఆగదు కదా ఆ తథనంతరం ఏం జరుగుతది అంటే ఏ వ్యక్తి అయితే గెలుస్తాడో అదే గవర్నమెంట్ పైన ఏర్పడుతుంది. ఏ గవర్నమెంట్ ఉంటే మనకు క్షేమమో ఆగవర్నమెంట్ నిజంగా ప్రజల సంక్షేమానికి పాటు పడతారు.విజిల్ కొట్టి నినాదాలు చెప్పి హడావిడి చేసి ఆగమాగం కావద్దు. ఓటు చాలా జాగ్రత్తగా వేయాలి ఎందుకంటే రాబోయే ఐదు సంవత్సరాలు మన భవిష్యత్తును రాసేది మన ఓటు వేసిగందరగోళం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే నేను కోరుతున్నది భారతదేశంలో ఇంకా ప్రజాస్వామ్యపక్రియ పరిమితి పెరగాల్సింది ఉంది. ఒక్కవిషయం అందరూ గమనించాల్సింది పార్టీల చరిత్ర అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసారో వాళ్ళ వైఖరి ఎలా ఉందో వాళ్ల చేతుల్లోకి అధికారం రైతుల గురించి ప్రజల గురించి ఎలా ఆలోచిస్తారు. ఇవన్నీ చూసి ఆలోచించి ఓటు వేస్తేనే నిజమైన ప్రజాస్వామ్యంలో ఆ పరిమితి ప్రజలు ఓట్లు వేస్తే ఎన్నికలలో ప్రజలు గెలవడం అనేది ప్రారంభమైతది దేశం చాలా ముందుకు వెళు తుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ చరిత్ర మీకు తెలుసు కాంగ్రెస్ పార్టీ మీకు తెలుసు టిఆర్ఎస్ 24 ఏళ్ల సంవత్సరాల కింద పుట్టిందే తెలంగాణ కోసం ,తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ మీ అందరికీ తెలుసు కాంగ్రెస్ 50 సంవత్సరాలు ఢిల్లీని, రాష్ట్రాన్ని కలిపి పరిపాలించారు చరిత్ర అంతామీకు తెలుసు ఈ విషయాలన్నీ మీరు తెలుసుకోవాలి టిఆర్ఎస్ 2014లో అధికారులకు వచ్చినప్పుడు రాష్ట్ర పరిస్థితి చాలా గందరగోళంలో ఉండేది అందరు గమనించాలి.కరెంటు ,మంచినీళ్లు, సాగునీరు,ఇండస్ట్రీలు లేవు చాలా ఇబ్బంది పరిస్థితి. కొత్త రాష్ట్రం వచ్చినప్పుడు కొత్త కుండలో ఈగ సచ్చినట్లు కొత్త సంసారం మూడు నాలుగు నెలలు మేదో మధనం చేసాము.రైతులకు, చేనేత కార్మికులు ,డజన్ల సంఖ్యలో ఆత్మహత్య చేసుకున్నారు. భూదాన్ పోచంపల్లి,దుబ్బాక, సిరిసిల్లలో చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. చాలా భయంకరమైన పరిస్థితి ప్రజలు వలస పోవడం మన పక్కనున్న మహబూబ్నగర్ నుండి 18 లక్షల మంది ముంబాయికి వలసబోయిన పరిస్థితి. ఈ రకంగా చాలా పరిస్థితి ఏర్పడింది. పేదల సంక్షేమం, తర్వాత వ్యవసాయం అభివృద్ధి జరగాలి. అందుకోసం చర్యలు చేపట్టాలని ఒకపాలసీ ప్రకారం నిర్ణయాలు తీసుకుని అమలు పరచడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు పెన్షన్ 40,70 రూపాయలు కాంగ్రెస్ వచ్చాక 200 అదే మన ప్రభుత్వం వచ్చాక 2000 ఇవ్వడం జరిగింది.కనీసం ఎవరైతే అవసరం ఉన్నవాళ్లు ఉన్నారో రెండు పూటలా ఎవరినిఅన్నం అడుక్కోకుండా ఉండాలని పెన్షన్ ఇవ్వడం జరిగింది. పెద్ద దిక్కుతో పిల్లలను పోషించుకునే స్థితిలో లేని వారిని చూసి వారికి కూడా పింఛన్ జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంపద పెరిగితే పెన్షన్ 2000 నుంచి విడతలవారీగా 5000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే పేదింటి బిడ్డ భారం కాకూడదని కళ్యాణ లక్ష్మి పథకం కింద 50 వేల నుండి లక్షకు కూడా అమలు చేశాం. విదేశాల్లో చదువుకునే పిల్లలకు ఉన్నత విద్యతో 20 లక్షలు రూపాయలతో స్కాలర్షిప్ ఇస్తున్నాం. రంగారెడ్డి జిల్లాలో మా ప్రాంతానికి మెడికల్ కాలేజ్ కావాలని అడిగిన వెంటనే మీరు ఖాన్ పేటలోని కొద్ది రోజుల క్రితమే శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం ఇండియాలో నెంబర్ వన్ గా తెలంగాణ ఉంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చాలా వరకు రియల్ ఎస్టేట్ పోగా మిగిలిన భూమి రైతాంగం వ్యవసాయం చేసుకుంటూ కరెంటు బోర్ల మీద ఆధారపడ్డారు.ఇబ్రహీంపట్నం చెరువు బాగాలేక ఎండిపోయి ఎడారిగా ఉంటే కిషన్ రెడ్డి ఎప్పుడు చెరువు గురించి మాట్లాడి 35 కిలోమీటర్ల వరకు కాలువను బాగు చేయిస్తే మా చెరువు నిండుతుంది అనగానే 15 కోట్లు తో బాగు చేయించడంతో మంచి వర్షాలతో నేడు నిండుకుండ లాగా ఇబ్రహీంపట్నం చెరువు బ్రహ్మాండంగా కనబడుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పెడితే 1098 కేసులు కాంగ్రెస్ నాయకులు పెడితే అభివృద్ధి చేశాం ఇబ్రహీంపట్నం ఇంకా చేయాల్సిన ఉన్నాయి. అవన్నీ కూడా ఇవ్వాల్సిన వ్యక్తి కూడా మీకు కూడా చెప్పుకోవడం జరుగుతుంది.ఎందుకంటే అది కచ్చితంగా మీరు నెరవేరుస్తారని మా ఆశ ఖచ్చితంగా జరుగుతుందని మేము అందరికీ కూడా చెప్పడం జరిగిందన్నారు. మీ మాటగా ప్రజానీకానికి చెప్పాల్సిందిగా కోరుతున్నామన్నారు. నాగార్జునసాగర్ హైవే బి.యన్ రెడ్డి నుండి మాల్ వరకు లక్షల మంది నిత్యం ప్రయాణిస్తున్న వేళ ఒకే లైన్ రోడ్డుతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు కాబట్టి నాలుగు లైన్ల రోడ్డు వేయాలి,శంషాబాద్, సాగర్ రింగ్ రోడ్డు నుండి ఇబ్రహీంపట్నం వరకు మెట్రో లైన్,అదే విధంగా జాపాల, రంగాపూర్,అబ్జర్వేటరీ ఉంది దానిని సుక్కాపూర్ పట్నం అంటారు.అందులో యూనివర్సిటీ కాలేజీలో 200 ఎకరాలు భూమిఉంది. ఆ భూమిలో పిజి కాలేజ్,పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజ్ ఇవ్వాలని, అలాగే స్థానికంగా 30 వేల మంది యువతకు లభించేలా ఎలిమినేడు కొంగరకలాన్ బల్జాగూడ, తాళ్లపల్లి గూడ, మొండి గౌరెల్లి లో కాలుష్యరైహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి. అంతర్జాతీయ ప్రమాణాలతో కొహెడ పండ్ల మార్కెట్ 150 ఎకరాల్లో 450 కోట్లతో మార్కెట్ పూర్తిచేసి శంకుస్థాపన చేయాలని కోరారు. మున్సిపల్ లో మౌలిక వసతులు కోసం 200 కోట్లతో రూపాయలతో ప్రత్యేక అభివృద్ధి పనుల కోసం మీరు దృష్టి సారించాలని అన్నారు. ఫోర్ట్ స్టేడియం 4:30 ఎకరాల్లో, ఇబ్రహీంపట్నంలో తీసుకున్న మున్సిపల్ కేంద్రాల్లో మినీ స్టేడియాలు ఇవ్వాలని కోరారు. ప్రతి గ్రామం డబల్ రోడ్డు రావాలని ఎందుకంటే ఓ ఆర్ ఆర్ దగ్గరగా ఉన్నటువంటి ఇబ్రహీంపట్నం ప్రజలందరూ మున్సిపాలిటీలు వ్యాప్తిగా పెరుగుతున్నాయి దానికోసం పెద్ద రోడ్లు వేయాలి.నియోజకవర్గంల 23% దళిత కుటుంబాలు ఉన్నాయి. పదివేల కుటుంబాలకు దళితబంధు ఇవ్వాలని ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు మైనార్టీలకు ఎక్కువ నిధులు కేటాయించి ఇవ్వాలని వచ్చి రాబోయే కాలంలో ప్రజా సంక్షేమం కోసం, సంక్షేమ కార్యక్రమలతో ముందుకు తీసుకుపోతాం ఇబ్రహీంపట్నం మరొకసారి చిరస్థాయిగా ఇబ్రహీంపట్నం అంటే మచ్చదులుగా బ్రహ్మాండమైనటువంటి బంగారు తునకగా తయారు చేసే విధంగా కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని భవిష్యత్తులో కూడా ప్రజాసేవల కోసం అంకితభావంతో పని చేస్తాను. ప్రజల మన్ననలు పొందుతానని అన్నారు. ఈ కార్యక్రమంలోపార్లమెంట్ సభ్యులు కేశవరావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, నోముల కృష్ణ గౌడ్, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరుపుల చంద్రయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి,జక్క రాంరెడ్డి, రొక్కం భీమ్ రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### అధిక డబ్బు సంపాదించాలని మద్యం నిలుపుంచకండి

### ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ హెచ్చరించారు





తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 14రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ వివిధ గ్రామాలలో అక్రమంగా మద్యం నిలుపు ఉంచిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వానికి సుఖం చెల్లించని మద్యంతో పాటు అక్రమంగా ప్రభుత్వం నిషేధిత గంజాయి స్పీటిక లాంటి మత్తు పదార్థాలు అమ్మినట్టయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని దానికి సహకరించిన వ్యక్తులు పై నా కూడా చర్యలు తప్పమన్నారు.ఎవరికైనా అక్రమంగా మద్యం అమ్ముతున్నట్టు తెలిసినట్లయితే ఆమనగల్ ఎక్సైజ్ కార్యాలయం 8712658742 కు లేదా9000571671 నెంబర్స్ కు గాని తెలపాలని సూచించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో నిర్బంధనలకు విరుద్ధంగా వివరించే వారిపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎక్సైజ్ సీ ఐ బద్యనాథ్ చౌహన్ తెలిపారు.అదేవిధంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మద్యం వినియోగదారులు ప్రజలు నకిలీ మద్యం బారిన పడకుండా ప్రభుత్వం పకిడిబందీగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యం గుర్తించడానికి వేరిట్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఎలక్షన్ సమయంలో మధ్యతరగతి కుటుంబాలు చిన్నచిన్న కిరాణా షాపులు పెట్టుకున్న వారు చాలా జాగ్రత్తగా ఉండాలని అతిగా డబ్బు సంపాదించాలని మద్యం నిలువు చేసుకోకూడదని పిలుపునిచ్చారు.



## సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ కే మద్దతు... డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 14..బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాదరణ ఉందని, ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్టుగూడ డివిజన్ లంబాడి బస్తి, ఇతర ప్రాంతాల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తిగుళ్ల పద్మారావు గౌడ్ తో స్థానిక కార్పొరేటర్ రాసురి సునీత, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను వివరిస్తూ పాదయాత్ర చేస్తూ గడప గడప కు ప్రచారాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో లోని అన్ని పథకాలు ప్రజా ఆమోదయోగంగా ఉన్నాయని ఇప్పటికే వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ప్రజల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వంపై అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని అధిక మెజారిటీలో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పద్మారావు గౌడ్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజల మద్దతు కోరుతూ ప్రచారాన్ని సాగించారు.ఈ కార్యక్రమంలో సీతాఫల్మండి కార్పొరేటర్ సామల హేమ, బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో మార్పు మొదలైంది

## "డిసెంబరు 3న కల్వకుర్తిలో కాంగ్రెస్‌దే ప్రభంజనం "

### గ్రామ గ్రామాన కసిరెడ్డికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

### మన భవిష్యత్తు మన చేతిలో ఉంది

### ఓటుతో సమాధానం చెబుదాం

### ధర్మం వైపు ఉన్న కసిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

### కార్యక్రమానికి హాజరైన కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,ఠాగూర్ బాలాజీ సింగ్, చీమర్ల అర్జున్ రెడ్డి, ఆనంద్ కుమార్,ఎండి నిజామోద్దిన్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 14కల్వకుర్తి ప్రజానీకం నూతన మార్పు కోరుకుంటున్నారనీ కల్వకుర్తి భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని... అందరి సంక్షేమం కోసం కాంగ్రెస్‌ను ఆదరించి కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,ఠాగూర్ బాలాజీ సింగ్,చీమర్ల అర్జున్ రెడ్డి, ఆనంద్ కుమార్‌లు అన్నారు.మంగళవారం కల్వకుర్తి మండలంలోని మాచెర్ల,జిల్లెల్ల,యంగంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు వివరించి చేతి గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనల్లో అవినీతి అక్రమాలు పెట్రేగిపోయాయని,కల్వకుర్తి అభివృద్ధి శూన్యంగా మిగిలిందనీ రాష్ట్రంలో దొరతనం పెరిగిపోయిందని వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం ఈ ఎన్నికలు వచ్చాయని, ఎక్కడా పొరపాటు చేయకుండా ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కల్వకుర్తి అభివృద్ధి చేసుకుందామనీ ప్రజలకు సూచించారు.కాంగ్రెస్ హయాంలోనే సబ్బండ వర్గాలకు పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం మొత్తం బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో అరాచక పాలనకు అంతం పాడుతూ ప్రజల తీర్పు ఉండబోతుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతో అవసరం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి అభిమాని కార్యకర్తలు ఒక యుద్ధ సైనికుల్లా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చేతి గుర్తుకి ఓటు వేసి కల్వకుర్తిలో బారి మెజార్టీ దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఈసారి శాసనసభ ఎన్నికలలో మనం వేసే ఓటు అవినీతిపరుల్లో గుండెల్లో గుబులు పుట్టే విధంగా ఉండాలి: డాక్టర్ చినుకాని శివప్రసాద్



చౌటుప్పల్, వార్త మిర్రర్: ఈసారి జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ప్రజలు వేసే ప్రతి ఒక్క ఓటు కూడా అవినీతిపరుల్లో గుబులు పుట్టే విధంగా ఉండాలని డాక్టర్ చినుకానీ శివప్రసాద్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేయడం జరిగినది. ప్రతి శాసనసభ ఎలక్షన్స్ లో ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని దానిని సెలవు దినంగా ఉపయోగించుకోకూడదని మనం వేసే ప్రతి ఒక్క ఓటు కూడా నిజాయితీగా ఉండాలని మనకు ఓటు అనే ఆయుధం ద్వారా రాజ్యాంగం కల్పించినటువంటి హక్కును ప్రతి ఒక్క 18 సంవత్సరాలు దాటిన యువత ఉపయోగించుకోవాలని వీళ్ళు వేసే ఓటు బాధ్యతాయుతంగా ఉండాలని ప్రలోభాలకి లొంగ కుండా నిజమైనటువంటి సేవలందించే నాయకునికి ఓటు వేయాలని ప్రజల సొమ్మును దోచుకునేటటువంటి నాయకులను తరిమివేసే అవకాశం ఓటు అనే ఆయుధానికి ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కుని బాధ్యతయుతంగా ఉపయోగించుకోవాలని, ఓటు వేసే వజ్రాయుధాన్ని సమాజం కొరకు తన కుటుంబం కొరకు అభివృద్ధి పథంలో ఉపయోగపడే విధంగా ఉపయోగించుకోవాలని రాష్ట్ర భవిష్యత్తును దేశ భవిష్యత్తును ఓటు అనే ఆయుధం ద్వారా తన యొక్క బాధ్యతను నెరవేర్చుకోవాలని తెలియజేయడం జరుగుతుంది అని అన్నారు.

**డా.చినుకాని శివప్రసాద్. సహస్ర ఫౌండేషన్ చైర్మన్ చౌటుప్పల్**

## గొప్ప ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్.! పెన్సిల్ ఆర్ట్ నైపుణ్యంతో వేసిన గణేష్ సాగర్ ఫోటో.!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన యువకుడు మందుగుల శ్రీనివాస్ చిన్నతనం నుంచి ఆర్ట్ పై ఉన్న ఇష్టంతో ఆర్టిస్టుగా 25 సంవత్సరాలుగా ఎన్నో వ్యాపార సంస్థలకు సముదాయాలకు ఆర్టులు వేస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న సమయంలోశ్రీనివాస్ కు అనుకోకుండా అనారోగ్యానికి గురై ఆరు సంవత్సరాలుగా ఇంటికి పరిమితమై.!తన కలను తన ఇష్టాన్ని ఇంట్లో నుంచి ఎందరో మహనీయుల ఫోటోలని ప్రముఖ రాజకీయ నాయకుల ఫోటోలని తాను అభిమానించే అన్నల ఫోటోలని పెన్సిల్ ఆర్ట్ లు వేస్తూ.! పెన్సిల్ ఆర్ట్ తో అద్భుతమైన చిత్రాలను గీస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు శ్రీనివాస్ "వార్త మిర్రర్ దినపత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్ ఫోటోని అద్భుతంగా ఆర్ట్ వేసి పుట్టినరోజు సందర్భంగా గణేష్ సాగర్ కి పంపించారు.! మందుగుల్ల శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎస్.ఎస్.సి చిన్ననాటి మిత్రులు "తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్" కొంత ఆర్థిక సహాయం అందజేసిన.! ఎవరు ఏమి చేసినా.! తాత్కాలికమే అనేది నిజం.! కొంతవరక మిత్రుల అండ అనేది నిజం.! తన చిన్ననాటి మిత్రులు.! డాక్టర్ రమేష్ సాగర్ "జక్కడి సుదర్శన్ రెడ్డి"కొండూరి భాస్కర్"హజార్ బాయ్"రాసాల యాదయ్య"రాసమల్ల గణేష్"వీరమల్ల వెంకటేష్"అంతటి జంగయ్య" పెద్దగోని రమేష్ "పి వెంకటేష్"రాపర్తి కరుణాకర్" కాజాద్దీన్ మౌలానా జాంగిర్ "ధరణి శీను"చిన్ననాటి మిత్రులు ధైర్యం చెప్పిన.! ఎన్ని సహాయ సహకారాలు అందజేసిన.! మందుగుల శ్రీనివాస్ కు మంచి ఆర్థిక భరోసా కలిగించే ప్రభుత్వ ఉద్యోగం కోసం అందరం కృషి చేయాలని నా విన్నపం మీ. యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్



## సీతా ఫల్మండి లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 14... సీతా ఫల్మండి లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం సీతా ఫల్మండి డివిజన్ లోని జోషీ కాంపౌండ్, రామాలయం,మేడి బావి,బూత్ బంగ్లా ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ తాను చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు.సికింద్రాబాద్ నియోజక వర్గంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు. దళిత బందు పథకం విఫలం అయ్యిందని, నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమయిన లబ్ధిదారులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నియోజక వర్గ ప్రజలు నా కుటుంబ సభ్యులు అని,మీకు ఏ ఆపద వచ్చిన ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సమస్యల సుడిగుండం లో ఉన్న సికింద్రాబాద్ ను సమస్యలు లేని సికింద్రాబాద్ గా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. అంతకుముందు అభ్యర్థి సీతా ఫల్మండి డివిజన్ లో పాదయాత్ర చేపట్టారు.తనను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించి సేవ చేసుకునే భాగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నగులూరు కృష్ణ కుమార్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, అనిల్, శిల్పా చారీ, కొండల్ వెంకటేశ్వర రావు,అభిషేక్, అడ్వకెట్ శ్రీనివాస్, కిషోర్ యాదవ్, రవి, కరీం, వహిదుద్దిన్, రాజు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే బిఆర్ఎస్ నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారు

### హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 14 నవంబర్ : భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ర్యాలీ కొనసాగుతుంది ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పెప్పర్ స్ప్రే కొట్టింది కళ్ళకు అయితే మెదడు పనిచేయట్లేదు అని అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రాబోతుంది కావున టిఆర్ఎస్ పార్టీ ఓర్చుకోలేకపోతుందని అన్నారు

# బడంగ్‌పేట్‌లో లార్డ్స్ స్కూల్ స్పోర్ట్స్ మీట్

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




వార్త మిర్రర్, బాలాపూర్ : బడంగ్ పేట్ ని లార్డ్స్ పాఠశాలలో పండిట్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు, స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ శిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని విజేతలకు పతకాలు, అభినందన పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సంద్భంగా చైర్మన్ మాట్లాడుతూ, లార్డ్స్ పాఠశాలలో కేవలం విద్యకే కాకుండా క్రీడలకు సైతం ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థి యొక్క సంపూర్ణ వికాసానికి సరియైన శిక్షణ ఇస్తున్నామన్నారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి యొక్క అంతర్గత నైపుణ్యాలను వెలికితీసి వారి పరిపూర్ణ వికాసాన్ని పెంపొందించడంలో లార్డ్స్ స్కూల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఎస్ ఎఫ్ ఏ లో విజయకేతనం ఎగరేసిన విద్యార్థులను అభినందిస్తూ , పతకాలను, అభినందన పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి. ప్రిన్సిపాల్ ఆర్. సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీదే విజయం

**కాంగ్రెస్ పార్టీ గెలుపు కోరుకుంటున్న ప్రజలు**

**ఎవరి నోట విన్న కాంగ్రెస్ కే ఈసారి ఛాన్స్ అంటున్నారు**

**బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి**



వార్త మిర్రర్ – బాలాపూర్ : మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. ఎవరిని అడిగినా ఈసారి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తామని చెబుతున్నారని, రాష్ట్రంలోనూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. మంగళవారం నాడు



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అల్మాస్ గూడ 24 వ డివిజన్‌లో కేఎల్ఆర్ మద్దతుగా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ లో మల్ రెడ్డి రంగారెడ్డి నగర్,వైస్సార్ నగర్ ,ఫేస్ 1, 2 కాలనీలలో ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఆరు గ్యారంటీల ను ప్రజలకు తెలియజేశారు.

# పట్నంలో దద్దరిల్లిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ

**ఇబ్రహీంపట్నం ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్**

**రూ 2934 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి**

**మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి**

**సభకు తండోపతండాలుగా తరలి వచ్చిన జనం**

**ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించిన ముఖ్యమంత్రి కేసీఆర్**



వార్త మిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 14 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంగళవారం ఖానాపూర్ సమీపంలో ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ భారీగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనడం జరిగింది.మంగళవారం జరిగిన ఈ ప్రజాఆశీర్వాద బహిరంగ సభకు ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సీఎం కేసీఆర్ వచ్చేవరకు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తమదైన శైలిలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం టిఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో తదితరులు అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ మన దేశంలో స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజాస్వామ్య ప్రక్రియరాలేదు. ఆ పరిణితి వస్తే ఆదేశాలు బ్రహ్మాండంగా ముందుకు దూసుకుపోతున్నాయన్నారు.ప్రజాస్వామ్య ప్రక్రియ మన దగ్గరకి రావాలని చెప్పి మీ అందరిని ప్రార్థిస్తున్నాను అన్నారు. దేశంలో ఎన్నికలు వచ్చినాయి అంటే పెద్ద హడావిడి, అబద్ధాలు ఆడడం, వాగ్దానాల తర్వాత వాటిని నెరవేర్చక ప్రజలు అశాంతి గురి కావడం ఇవన్నీ జరుగుతున్నాయి.ఎన్నికలు చాలాసార్లు వచ్చాయి. మీరు ఎన్నికల్లో ఎన్నోసార్లు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నుండి బిఆర్ఎస్ తరఫున మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఉన్నారు. ముఖ్యంగా అభ్యర్థుల వెనకాల పార్టీలు ఉంటాయి ఆపార్టీల చరిత్ర ఓటర్లు గమనించాలి. ఏ పార్టీ చేతుల్లో రాష్ట్రం ఉంటే సంక్షేమం బాగుంటుంది ఎవరి చేతుల్లో పెడితే మంచి జరుగుతుందనేది మీరు గ్రామాలలో దయచేసి ఈ విషయాన్ని చర్చ పెట్టాలని మీ అందరిని కోరుతున్నారు.ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉండేది ఒకటే ఆయుధం అదే మీ ఓటు.ఎన్నికల అయిపోతే ఎవరో ఒకరు గెలిస్తారు అక్కడితో ఆగదు కదా ఆ తథనంతరం ఏం జరుగుతది అంటే ఏ వ్యక్తి అయితే గెలుస్తాడో అదే గవర్నమెంట్ పైన ఏర్పడుతుంది. ఏ గవర్నమెంట్ ఉంటే మనకు క్షేమమో ఆగవర్నమెంట్ నిజంగా ప్రజల సంక్షేమానికి పాటు పడతారు. విజిల్ కొట్టి నినాదాలు చెప్పి హడావిడి చేసి ఆగమాగం కావద్దు. ఓటు చాలా జాగ్రత్తగా వేయాలి ఎందుకంటే రాబోయే ఐదు సంవత్సరాలు మన భవిష్యత్తును రాసేది మన ఓటు వేసిగందరగోళం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే నేను కోరుతున్నది భారతదేశంలో ఇంకా ప్రజాస్వామ్యపక్రియ పరిమితి పెరగాల్సింది ఉంది. ఒక్కవిషయం అందరూ గమనించాల్సింది పార్టీల చరిత్ర అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసారో వాళ్ళ వైఖరి ఎలా ఉందో వాళ్ల చేతుల్లోకి అధికారం రైతుల గురించి ప్రజల గురించి ఎలా ఆలోచిస్తారు. ఇవన్నీ చూసి ఆలోచించి ఓటు వేస్తేనే నిజమైన ప్రజాస్వామ్యంలో ఆ పరిమితి ప్రజలు ఓట్లు వేస్తే ఎన్నికలలో ప్రజలు గెలవడం అనేది ప్రారంభమైతది దేశం చాలా ముందుకు వెళుతుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ చరిత్ర మీకు తెలుసు కాంగ్రెస్ పార్టీ మీకు తెలుసు టిఆర్ఎస్ 24 ఏళ్ల సంవత్సరాల కింద పుట్టిందే తెలంగాణ కోసం ,తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ మీ అందరికీ తెలుసు కాంగ్రెస్ 50 సంవత్సరాలు ఢిల్లీని, రాష్ట్రాన్ని కలిపి పరిపాలించారు చరిత్ర అంతామీకు తెలుసు ఈ విషయాలన్నీ మీరు తెలుసుకోవాలి టిఆర్ఎస్ 2014లో అధికారులకు వచ్చినప్పుడు రాష్ట్ర పరిస్థితి చాలా గందరగోళంలో ఉండేది అందరు గమనించాలి.కరెంటు ,మంచినీళ్లు, సాగునీరు,ఇండస్ట్రీలు లేవు చాలా ఇబ్బంది పరిస్థితి. కొత్త రాష్ట్రం వచ్చినప్పుడు కొత్త కుండలో ఈగ సచ్చినట్లు కొత్త సంసారం మూడు నాలుగు నెలలు మేదో మధనం చేసాము.రైతులకు, చేనేత కార్మికులు ,డజన్ల సంఖ్యలో ఆత్మహత్య చేసుకున్నారు. భూదాన్ పోచంపల్లి,దుబ్బాక, సిరిసిల్లలో చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. చాలా భయంకరమైన పరిస్థితి ప్రజలు వలస పోవడం మన పక్కనున్న మహబూబ్నగర్ నుండి 18 లక్షల మంది ముంబాయికి వలసబోయిన పరిస్థితి. ఈ రకంగా చాలా పరిస్థితి ఏర్పడింది. పేదల సంక్షేమం, తర్వాత వ్యవసాయం అభివృద్ధి జరగాలి. అందుకోసం చర్యలు చేపట్టాలని ఒకపాలసీ ప్రకారం నిర్ణయాలు తీసుకుని అమలు పరచడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు పెన్షన్ 40,70 రూపాయలు కాంగ్రెస్ వచ్చాక 200 అదే మన ప్రభుత్వం వచ్చాక 2000 ఇవ్వడం జరిగింది.కనీసం ఎవరైతే అవసరం ఉన్నవాళ్లు ఉన్నారో రెండు పూటలా ఎవరినిఅన్నం అడుక్కోకుండా ఉండాలని పెన్షన్ ఇవ్వడం జరిగింది. పెద్ద దిక్కుతో పిల్లలను పోషించుకునే స్థితిలో లేని వారిని చూసి వారికి కూడా పింఛన్ జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంపద పెరిగితే పెన్షన్ 2000 నుంచి విడతలవారీగా 5000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే పేదింటి బిడ్డ భారం కాకూడదని కళ్యాణ లక్ష్మి పథకం కింద 50 వేల నుండి లక్షకు కూడా అమలు చేశాం. విదేశాల్లో చదువుకునే పిల్లలకు ఉన్నత విద్యతో 20 లక్షలు రూపాయలతో స్కాలర్షిప్ ఇస్తున్నాం. రంగారెడ్డి జిల్లాలో మా ప్రాంతానికి మెడికల్ కాలేజ్ కావాలని అడిగిన వెంటనే మీరు ఖాన్ పేటలోని కొద్ది రోజుల క్రితమే శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం ఇండియాలో నెంబర్ వన్ గా తెలంగాణ ఉంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చాలా వరకు రియల్ ఎస్టేట్ పోగా మిగిలిన భూమి రైతాంగం వ్యవసాయం చేసుకుంటూ కరెంటు బోర్ల మీద ఆధారపడ్డారు.ఇబ్రహీంపట్నం చెరువు బాగాలేక ఎండిపోయి ఎడారిగా ఉంటే కిషన్ రెడ్డి ఎప్పుడు చెరువు గురించి మాట్లాడి 35 కిలోమీటర్ల వరకు కాలువను బాగు చేయిస్తే మా చెరువు నిండుతుంది అనగానే 15 కోట్లు తో బాగు చేయించడంతో మంచి వర్షాలతో నేడు నిండుకుండ లాగా ఇబ్రహీంపట్నం చెరువు బ్రహ్మాండంగా కనబడుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పెడితే 1098 కేసులు కాంగ్రెస్ నాయకులు పెడితే అన్ని క్లియరెన్స్ వచ్చిన తర్వాత మొన్ననే దాన్ని ఓపెన్ చేసి ప్రారంభించడం జరిగింది.రైతు అనేవాడు స్థిరంగా ఉండాలని ఆలోచించి రైతుబంధు పథకం తెచ్చాం రైతుబంధు దేశంలోనే ఎక్కడ లేదు బయట దేశాల్లో కూడా లేదు. పెట్టుబడి పెట్టలేక రైతులకు కూడా ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి నెలకొల్పింది.రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం. కంటి వెలుగుతో మూడు కోట్ల ప్రజలకు గ్రామాల్లోకి వెళ్లి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు కూడా చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి అయినవారికి ఆడ బిడ్డకు మగ బిడ్డకు డబ్బులు అందిస్తున్నాం అమ్మ ఒడి ద్వారా ప్రసూతి అయిన వారిని ఇంటి దగ్గరే దించుతున్నాం. సుమారు 700 కోట్లతో కిషన్ రెడ్డి ఇక్కడ రోడ్లన్నీ డబల్ రోడ్లువేశారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే ఇబ్రహీంపట్నం యొక్క ముఖచిత్రం మారిపోతుంది. పట్నంలో కలెక్టరేట్ కోహెడలో పండ్ల మార్కెట్ వీటన్నిటి నుంచి ఫాక్స్ కాన్ కంపని ఇండస్ట్రీ ఇక్కడికే వస్తున్నాయి. రావడంతో లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కిషన్ రెడ్డి తన గ్రామంలో 600 ఎకరాలలో పరిశ్రమలు కాలుష్యం పొల్యూషన్ లేనటువంటి ఇండస్ట్రీలు ప్రయత్నం చేయాలని కోరారు. ఇవన్నీ జరగాలంటే మంచి రెడ్డి కిషన్ రెడ్డి గెలవాలి దయచేసి మీ అందరినీ కోరేది ఒకటే ప్రజలందరికీ విషయాలు చెప్పి వివరించి మీరు తప్పకుండా కిషన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మన ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాల కింద వచ్చినప్పుడు ఇదే గడ్డమీద ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ఇచ్చిన ప్రకారం ఇబ్రహీంపట్నంలో అత్యధిక నిధులు ఇస్తానని బంగారు తునకలా తయారు చేస్తానని అని ఆనాడు మాట ఇచ్చిన ప్రకారంగానే నేడు 2931 కోట్లతో గత ఐదు సంవత్సరాల నుండి అభివృద్ధి దశలో నడిపినటువంటి నాయకుడు కెసిఆర్. మాట ఇచ్చిన ప్రకారంగా అన్ని విధాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కేశవరావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, నోముల కృష్ణ గౌడ్, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరుపుల చంద్రయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి,జక్క రాంరెడ్డి, రొక్కం భీమ్ రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.